


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162


**సంజూ శాంసన్ విధ్వంసం.. ఢిల్లీపై చెన్నై సూపర్ కింగ్స్ ఘన విజయం**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 126 | బుధవారం 06 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3


# తమిళనాట రాజకీయ ఉత్కంఠ



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్కంఠభరిత ఫలితాలు వెలువడ్డాయి. 234 స్థానాలున్న అసెంబ్లీలో ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లభించలేదు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) 108 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌కు 10 సీట్ల దూరంలో నిలిచిపోయింది. దీంతో రాష్ట్రంలో హంగ్ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు టీవీకే మూడు ప్రధాన మార్గాలపై దృష్టి సారించి, రాజకీయ సమీకరణాలపై తీవ్రంగా కసరత్తు చేస్తోంది.

- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో హంగ్ ఫలితాలు
- 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా తమిళగ వెట్రి కళగం (టీవీకే)
- మెజారిటీకి 10 సీట్ల దూరంలో నిలిచిన టీవీకే
- ప్రభుత్వ ఏర్పాటుకు మూడు ప్రత్యామ్నాయాలపై ఆ పార్టీ కసరత్తు
- చిన్న పార్టీలు, ఏఐఏడీఎంకే మద్దతు కోసం ప్రయత్నాలు

**ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే ముందు మూడు మార్గాలు!**

### బెంగాల్, అసోంలలో

# ఓట్ చోరీ



**జనాదేశాశ్‌ను చోరీచేసిన బిజెపి మరోమారు రాహుల్ విమర్శలు**

బెంగాల్, అసోంలో ఓటు చోరీ జరగిందని విపక్షనేత రాహుల్ మరోమారు ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఓటమి చెందడంతో కొందరు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జనాదేశాన్ని బీజేపీ చోరీచేసిందని ఆరోపించారు.

# ప్రధాని పర్యటనలో భారీ భద్రత

**కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అధికారులతో సమీక్షలో సిఎస్ ఆదేశం**



ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మే 10వ తెలంగాణలో పర్యటించనున్న నేపథ్యంలో భద్రతా పరంగా కట్టుదిట్టటైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు ఆదేశించారు. అలాగే తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా పొరపాట్లు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో

# రూ.5.11 లక్షల కోట్ల నాబార్డు రుణ ప్రణాళిక

నాబార్డు 2026-27 సంవత్సరానికి గాను రూ.5.11 లక్షల కోట్ల రుణ ప్రణాళికతో రూపొందించిన నాబార్డు క్రెడిట్ ప్లాన్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. రుణ ప్రణాళిక గతేడాది రూ.4.24 లక్షల కోట్లు ఉండగా... ఈ ఏడాది 20 శాతం పెంచి రూ.5,11,491 కోట్లతో ప్రాధమిక రంగానికి రుణ ప్రణాళిక ప్రకటించింది. సాగుకు మొత్తం రూ.2.55 లక్షల కోట్లు కేటాయించింది. ఇందులో పంట రుణాలు రూ.1.66 లక్షల కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ.34,972 కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణకు రూ.8,265 కోట్లు, ఫిషరీస్‌కు రూ.21,098 కోట్లు, హార్టికల్చర్‌కు రూ.11,961 కోట్లు కేటాయించింది. హార్టికల్చర్‌లో రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు రూ.5,313 కోట్లు కేటాయించారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.9,957 కోట్లు, అనుబంధ కార్యకలాపాలకు రూ.12,687 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేసింది. అలాగే ఎంఎస్ఎంఈ లకు రూ.1.64 లక్షల కోట్లు చొప్పున కేటాయించింది.



# విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం గెజిట్..

**విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై గెజిట్ విడుదల**

**ఏపీ చిరకాల ఆకాంక్ష నెరవేరిందన్న మంత్రి నారా లోకేశ్**

**ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు కృతజ్ఞతలు**

**సీఎం చంద్రబాబు నిరంతర కృషితోనే ఇది సాధ్యమైందని వెల్లడి**



విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, కనెక్టివిటీలో ఒక చారిత్రక ఘట్టమని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిన ఈ తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు

## విజయ్ మా పార్టీ మద్దతు కోరారు:

ఢిల్లీలో కీలక భేటీ తర్వాత కేసీ వేణుగోపాల్ ప్రకటన



## భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యం

జలధార - జల హారతి కార్యక్రమం పై మంత్రి



# ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామి

**డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లోనూ గ్లోబల్ లీడర్ ఎకోసిస్టమ్, ఇన్నోవేషన్, ఆర్అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ పైదృష్టి 'ఐటీపీ ఏరో - ఇండియా' ప్లాంట్ కు మంత్రి శ్రీధర్ బాబు భూమిపూజ**



## ఆకివీడు రామాలయ నిర్మాణం కేసు పిటిషన్‌ను కొట్టి వేసిన ఎపి హైకోర్టు

పశ్చిమగోదావరి జిల్లాలోని ఆకివీడులో రామాలయం నిర్మాణం అనుమతులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తే గత 80 సంవత్సరాలుగా అక్కడ రామాలయం ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని హైకోర్టు వ్యాఖ్యానించింది. అన్ని ఆధారాలు, రికార్డులు పరిశీలించిన తరువాత జిల్లా కలెక్టర్,

# బెంగాల్లో నేను ఓడిపోలేదు... రాజీనామా చేయను

**బిజెపి కుట్రలతో గెలిచింది.. తొత్తుగా మారిన ఎన్నికల సంఘం ప్రధాన విలన్ ఎన్నికల కమిషనర్ ..మమతా బెనర్జీ వ్యాఖ్యలు**

పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. లోక్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారంనాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..ఇసి, బిజెపిలపై ఘాటు విమర్శలు చేశారు. బిజెపి కనుసన్నల్లో ఇసి పనిచేసిందన్నారు. అమిత్ షా, ప్రధాని మోడీలు కలసి కటు÷-రలు చేశారని మండిపట్టారు. 'ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీ చేశారు' అని మమత ఆరోపించారు.



# ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామి

అంతర్జాతీయ ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రాన్ని కేవలం విడిభాగాల తయారీకే పరిమితం చేయకుండా.... గ్లోబల్ ఏరోస్పేస్ ఆర్ అండ్ డీ హబ్‌గా మార్చేందుకు అవసరమైన 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ హార్డ్ వేర్ పార్క్‌లో రూ.453 కోట్ల పెట్టుబడితో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న 'ఐటీపీ ఏరో - ఇండియా' మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ కు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఆనతికాలంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌లలో ఒకటిగా తెలంగాణను నిలిపామన్నారు. వరుసగా అయిదేళ్లు కేంద్రం నుంచి 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం రాష్ట్రంలోని పటిష్ఠమైన ఎకో సిస్టమ్‌కు నిదర్శనమన్నారు. బోయింగ్, జీఈ ఏవియేషన్, సాఫ్రాన్, లాక్హీడ్ మార్టిన్, టాటా వంటి గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలు ఇప్పటికే మన దగ్గర కార్యకలాపాలు నిర్వహిస్తున్నా యన్నారు. తాజాగా... ఈ జాబితాలో స్పెయిన్ దిగ్గజ సంస్థ 'ఐటీపీ ఏరో' కూడా చేరడంతో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమవుతుందన్నారు. సంప్రదాయ తయారీ రంగంతో పాటు డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లాంటి నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీస్ లోనూ రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. అందుకు అవసరమైన... మౌలిక సదుపాయాల కల్పన, ఎకోసిస్టమ్ అభివృద్ధి, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ తయారీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విమాన ఇంజిన్ల తయారీలో వినియోగించే అత్యంత కీలకమైన విడిభాగాలు ఈ 'ఐటీపీ ఏరో ? ఇండియా' నూతన మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ లో ఉత్పత్తి అవుతాయన్నారు. వచ్చే ఏడాది నాటికి ఇక్కడ కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయన్నారు. ప్రిసిషన్ ఇంజనీరింగ్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, క్వాలిటీ కంట్రోల్ తదితర విభాగాల్లో ప్రాథమికంగా 350 మంది నిపుణులకు ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 600కు పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐటీపీ గ్రూప్ సీఈవో ఈవా అజూలే, ఎండీ కార్లోస్ అల్జోలా, వైస్ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) వాలెంటిస్ గొరోనో, ఐటీపీ ఇండియా ఎండీ సందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

పంటను మాత్రమే కొనుగోలు చేయాలని భావిస్తోందని, మిగతా పంటను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. కేటీఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. అనంతరం జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ సందర్శించారు. అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 20 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.22,000 కోట్ల అప్పులు తీసుకువచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాల కారణంగా అక్కడి నుంచి నిధులు రాకపోవడంతో, మార్క్‌ఫెడ్ నిధులను వాడుకుంటున్నారని చెప్పారు. తాను చెప్పిన లెక్కలు తప్పైతే ప్రభుత్వం రుజువు చేయాలని సవాల్ విసిరారు. రైతులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, రేపటి వరకు గడువు ఇస్తున్నామని తెలిపారు. లేకపోతే రైతుల తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

# ఢిల్లీకి వెళుతున్న రేవంత్ రెడ్డి

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సాధించిన అఖండ విజయం ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. కేరళ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించి, కూటమి విజయంలో తనవంతు కృషి చేశారు. ప్రస్తుతం కేరళ ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠ కొనసాగుతుండగా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరు రేసులో బలంగా వినిపిస్తోంది. రేవంత్ రెడ్డికి, వేణుగోపాల్‌తో ఉన్న సన్నిహిత సంబంధాల నేపథ్యంలో, ఈ ఢిల్లీ పర్యటనలో కేరళ రాజకీయ సమీకరణాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది.

# విజయ్ మా పార్టీ మద్దతు కోరారు:

### విజయ్ అభ్యర్థనపై చర్చించడానికి ఖర్గే, రాహుల్ గాంధీ, సీనియర్ల సమావేశం

### సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేసీ వేణుగోపాల్

### విజయ్ అభ్యర్థనపై తుది నిర్ణయం తమిళనాడు యూనిట్‌దేనని స్పష్టీకరణ

తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ తమ మద్దతును కోరిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తెలిపారు. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన బలం 118. టీవీకే 108 సీట్లు సాధించినప్పటికీ, మరో పదిమంది ఎమ్మెల్యేల అవసరం ఉంది. ఈ క్రమంలో డీఎంకే కూటమిలోని కాంగ్రెస్, వీసీకే, వామపక్షాలు మద్దతును టీవీకే కోరవచ్చనే ప్రచారం జరిగింది. తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం మద్దతు కావాలంటూ విజయ్ కాంగ్రెస్ పార్టీని సంప్రదించారని తెలిపారు. అయితే విజయ్ అభ్యర్థనపై తుది నిర్ణయం తీసుకోవాల్సింది తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూనిట్ అని స్పష్టం చేశారు. ఈ మేరకు, నిర్ణయం తీసుకోవాల్సిందిగా తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ కు ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు. ఒక పార్టీ నిర్ణయం తీసుకోవడానికి ముందు రాజకీయ వ్యూహం, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, విజయ్ అభ్యర్థనపై చర్చించడానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తన నివాసంలో సీనియర్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ, తమిళనాడు పార్టీ ఇన్‌ఛార్జ్ గిరిష్ చోడంగర్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం కేసీ వేణుగోపాల్ పైవిధంగా స్పందించారు.

# ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి దుర్మరణం

## రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి

చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి (76) దుర్మరణం చెందారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్‌లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై తమిళ, తెలుగు, మలయాళంలో ఎన్నో విజయవంతమైన చిత్రాలను ఆయన నిర్మించారు. పలు సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేశారు. 'రంగం' ఫేమ్ హీరో జీవా.. ఆర్‌బీ చౌదరి తనయుడే. మరో తనయుడు రమేశ్ 'విద్యార్థి' చిత్రంలో హీరోగా నటించారు. వీరితోపాటు మరో ఇద్దరు కుమారులున్నారు. రాజస్థానీ అయిన ఆర్‌బీ చౌదరి 1950లో మద్రాసులో జన్మించారు. పూర్తి పేరు రతన్‌లాల్ భగత్‌రామ్ చౌదరి. సినిమాల్లోకి రాకముందు స్టీల్, జ్యువెల్లరీ తదితర వ్యాపారాలు నిర్వహించారు. ఆయన నిర్మించిన తొలి సినిమా 'ఆదిపాపమ్' (మలయాళం). 1988లో విడుదలైంది. 1990లో 'పుదు వసంతం'తో కోలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. 'నవ వసంతం' పేరుతో తెలుగులో రీమేక్ చేశారు. 'సుస్వాగతం'తో ఘన విజయాన్ని అందుకున్నారు. అది మొదలు 'సూర్యవంశం', 'రాజా', 'శీను', 'నువ్వు వస్తావని', 'నిన్నే ప్రేమిస్తా', 'ప్రియమైన నీకు', 'శివరామరాజు', 'గోరింటాకు', 'సంక్రాంతి'.. ఇలా కుటుంబమంతా కలిసి చూడదగ్గ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు.

# దేశాభివృద్ధికి కీలక నిర్ణయాలు

### రూ. 1,52,702 కోట్ల నిధుల మంజూరు

### చెరుకు రైతుల కోసం లక్ష కోట్లు కేటాయింపు

### మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు

### సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు

### ఉన్నత న్యాయస్థానంలో మరో నలుగురు జడ్జిల పెంపు

### కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా కేంద్ర క్యాబినెట్ ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ దాదాపు రూ. 1,52,702 కోట్ల నిధులను మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, సెమీకండక్టర్ రంగాలకు ఈ నిధులను కేటాయించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రం భారీ కేటాయింపులు చేసింది. చెరుకు రైతులకు తీపి కబురు అందించింది. 2026-27 సంవత్సరానికి గాను చెరుకు 'ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్' కోసం ఏకంగా రూ. 1 లక్ష కోట్లను కేటాయించింది. కాటన్ మిషన్.. పత్తి ఉత్పాదకతను పెంచేందుకు 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు మంజూరు చేసింది. టెక్నాలజీ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ప్రకటించింది. క్రిస్టల్ మ్యాట్రిక్స్ లిమిటెడ్.. సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటు కోసం ఈ సంస్థకు రూ. 3,068 కోట్లు కేటాయించారు. సుచి సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్.. మరో యూనిట్ కోసం రూ. 868 కోట్లు మంజూరు చేశారు. రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు మూడు కీలక మార్గాల్లో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నగద - మథుర రైల్వే లైన్ నిర్మాణానికి రూ. 16,403 కోట్లు, గుంతకల్ - వాడి లైన్ నిర్మాణానికి రూ. 4,758 కోట్లు కేటాయించారు. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. బుర్హ్వాల్ - సీతాపూర్ రైల్వే లైన్‌కు రూ. 2,276 కోట్లు కేటాయించారు. వీటితోపాటు మరికొన్ని ఇతర కీలక నిర్ణయాలను కేంద్ర క్యాబినెట్ తీసుకుంది. ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ కోసం రూ. 18,100 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. షిప్పింగ్ రంగం.. వడినర్‌లో ఓడల మరమ్మత్తుల సౌకర్యాల అభివృద్ధికి రూ. 1,570 కోట్లు కేటాయించారు. సుప్రీంకోర్టు బలోపేతం.. అత్యున్నత న్యాయస్థానం పనితీరును మరింత మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఒక కీలక విధాన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. దీంతోపాటు, సుప్రీంకోర్టులో మరో నలుగురు న్యాయమూర్తులను పెంచడానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో దేశ అత్యున్నత న్యాయస్థానంలో జడ్జిల సంఖ్య 33 నుంచి 37కు చేరుతుంది. ఈ భారీ కేటాయింపులు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, భారీగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

# ఎస్సీ కుటుంబాల ఆర్థిక అభివృద్ధి సమష్టి కృషి

ఎస్సీ కుటుంబాల సమీకృత ఆర్థిక అభివృద్ధికి సమష్టిగా కృషిచేయడం జరుగుతోందని.. సమీకృత ఆర్థిక అభివృద్ధి కార్యక్రమం (ఐఈడీపీ) ద్వారా ముఖ్యంగా ఎస్సీ కుటుంబాల సమగ్ర ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎన్ఎస్ఎఫ్‌డీసీ సీజీఎం సి.రమేష్ రావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఐఈడీపీపై జిల్లా అధికార యంత్రాంగం, నేషనల్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఎఫ్‌డీసీ) ఆధ్వర్యంలో భాగస్వామ్య పక్షాల సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో పాటు ఎన్ఎస్ఎఫ్‌డీసీ చీఫ్ జనరల్ మేనేజర్ సి.రమేష్ రావు, డీజీఎం అమిత్ భాటియా తదితరులు హాజరైన ఈ సమావేశంలో ఎస్సీ కుటుంబాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అందుబాటులో ఉన్న పథకాలు, వాటిని సద్వినియోగం చేసుకునేలా అందించాల్సిన ప్రోత్సాహంపై చర్చించారు. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీ-సూక్ష్మ రుణ సంస్థలు, సహకార సొసైటీలు, సహకార బ్యాంకుల ద్వారా అమలయ్యే పథకాలకు సంబంధించి ఎన్ఎస్ఎఫ్‌డీసీ అధికారులు వివరించారు. ఎన్ఎస్ఎఫ్‌డీసీ.. కేశినేని ఫౌండేషన్ భాగస్వామ్యంతో తొలిదశలో నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లో ఐఈడీపీ అమలు చేయనున్నట్లు తెలిపారు. తర్వాత జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, స్త్రీ నిధి, ఏపీఎస్ఎఫ్‌సీ, భాగస్వామ్య ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా రాయితీ రుణాలు అందించడం ద్వారా ఎస్సీ కుటుంబాలకు అవసరాల ఆధారంగా జీవనోపాధి కార్యక్రమాలను ప్రోత్సహించడం సమీకృత ఆర్థిక అభివృద్ధి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మొదటి దశలో కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీలో శిక్షణ పొందిన సుమారు 100 మంది ఎస్సీ మహిళలకు రుణ అనుసంధానం కల్పించడం జరుగుతుందన్నారు. న్ఎస్ఎఫ్‌డీసీ సీజీఎం సి.రమేష్ రావు మాట్లాడుతూ.. ఇంకా ఐఈడీపీ మొత్తం వ్యయం రూ. 20 కోట్లు కాగా, సుమారు 2000 మంది ఎస్సీ లబ్దిదారులకు యూనిట్‌కు సగటున రూ. లక్ష చొప్పున రుణం అందించబడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఐఈడీపీ ద్వారా ప్రత్యేకంగా పారిశ్రామిక సామర్థ్యాభివృద్ధి, సంప్రదాయ కళాకారుల అభ్యున్నతి జీవనోపాధి కార్యక్రమం కింద బ్రాండ్ అభివృద్ధి, మార్కెటింగ్ సహాయం వంటి పలు చర్యలు ఉంటాయన్నారు. వీటికి అదనంగా సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఎగ్జిబిషన్లు/ప్రదర్శనల్లో లబ్దిదారులు పాల్గొనడం కూడా ఇందులో భాగంగా ఉంటుందని వివరించారు. లెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పశు సంవర్ధక, ఉద్యాన రంగాల్లో అభివృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఈ రంగంలో ఏ2 మిల్క్, ది గోట్ ట్రస్ట్ ద్వారా వినూత్న ప్రాజెక్టుల అమలుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం కింద కూడా లబ్దిపొందేందుకు లబ్దిదారులను గుర్తించి శిక్షణతో పాటు రుణ మద్దతు, మార్కెటింగ్ సహకారం అందించి ఎస్సీ కుటుంబాల అభివృద్ధికి కృషిచేయనున్నట్లు తెలిపారు. వేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, ఎల్‌డీఎం కె.ప్రియాంక, పశు సంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, ఉద్యానశాఖ అధికారి పి.బాలాజీ కుమార్, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈవో పీటీ సెల్వి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అవినీతిపై చర్యలేవీ కెసిఆర్‌ను అరెస్ట్ చేసే దమ్ము లేదా

సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు.

మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపై రేవంత్ మళ్లీ వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు. 'కేసీఆర్‌తో బేరం కుదరలేదా. ఢిల్లీకి మూటలు సరిగా ముట్టడం లేదా. అన్ని కేసులను సీబీఐకి ఎందుకు అప్పగిస్తారు' అంటూ మండిపడ్డారు. రైతులు ఏడుస్తున్నారని.. వారి విషయంలో ప్రభుత్వానికి మానవత్వం లేదని కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. ఎంతమంది చనిపోతే రేవంత్ రెడ్డి కళ్లు చల్లబడతాయంటూ వ్యాఖ్యానించారు. కొనుగోళ్లు వెంటనే జరపాలని.. కోత పెడితే ఊరుకోమని హెచ్చరించారు. ప్రధాని మోదీ వస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవన్నారు. మోదీని చూసి రేవంత్ రెడ్డి భయపడుతున్నారంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం గెజిట్..

ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు గణనీయంగా బలపడతాయని, రైళ్ల నిర్వహణ సామర్థ్యం కూడా పెరుగుతుందని లోకేష్ పేర్కొన్నారు. ఈ మైలురాయి ద్వారా ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం అవుతుందని, కనెక్టివిటీ మెరుగుపడి ప్రజలకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రైల్వే జోన్ ఏర్పాటును సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేశారని నారా లోకేష్ గుర్తుచేశారు. ఆయన పట్టుదల వల్లే ఈ కల నెరవేరిందని, ఇందుకుగాను ముఖ్యమంత్రికి తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు లోకేష్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యం

రాష్ట్రంలో భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు జలధార - జల హారతి కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పనిచేస్తోందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. హనుమంత గుండం చెరువు నుంచి దాదాపు 23 కిలోమీటర్లు కాలువ పొడవున ఉన్న 5 చెరువుల్లో, వాగులు, వంకల్లో మట్టి పూడికతీత పనులను సొంత నిధులతో చేపట్టామని అన్నారు. 3 మీటర్లలోపు భూగర్భ జలాలు వచ్చేలా కృషి చేస్తున్నామని మంత్రి చెప్పారు. భూగర్భ జలాలు పెరిగితే రైతులంతా తమ బోర్ల ద్వారా పంటలను సాగు చేసుకునే వీలుంటుందని బీసీ జనార్ధన్ వెల్లడించారు. 23 కిలోమీటర్ల కాల్వ పొడవున జంగిల్ క్లియరెన్స్ పనులతో పాటు ఐదు చెరువుల్లో మట్టి పూడికతీత పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. చెరువులు, కాలువల్లో పూడికతీత కార్యక్రమంలో భాగంగా మట్టిని.. అవసరమైన రైతులు తీసుకువెళ్లే విధంగా వెసులుబాటు కల్పించనున్నట్లు చెప్పారు. మట్టిని తీసుకెళ్లే రైతులను ఇబ్బంది పెట్టకుండా అధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. కూటమి ప్రభుత్వం జలహారతి - జలధార కార్యక్రమాన్ని ఒక యజ్ఞం మాదిరిగా చేస్తోందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆకివీడు రామాలయ నిర్మాణం కేసు పిటిషన్‌ను కొట్టి వేసిన ఎపి హైకోర్టు

నగర పంచాయితీ కమిషనర్ రామాలయం నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని పేర్కొంది. ఈ నేపథ్యంలో పిటిషన్‌ను కొట్టివేస్తున్నామని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో రామాలయం నిర్మాణాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైన విషయం తెలిసిందే. ఈ పిల్‌పై హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం విచారణ జరిపిన అనంతరం.. దీనిపై ఇప్పటికే హైకోర్టు సింగిల్ బెంచ్‌లో రిట్ పిటిషన్లు ఉన్నందున అక్కడే తేల్చుకోవాలని తెలిపింది. ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నామని హైకోర్టు చెప్పగా.. డిస్మోజ్ చేయాలని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోరారు. దీంతో ఈ పిటిషన్‌ను హైకోర్టు డిస్మోజ్ చేసింది. అంతేకాకుండా పిల్‌ను ఉపసంహకరించుకున్నట్లు పిటిషనర్ల న్యాయవాది తెలిపారు. తాజాగా ఆలయ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈరోజు(మంగళవారం) హైకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. 80 సంవత్సరాలుగా అక్కడ రామాలయం ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో ఉందని.. అన్నింటినీ పరిశీలించాకే కలెక్టర్, నగర పంచాయితీ కమిషనర్ అనుమతులు ఇచ్చారని పేర్కొంటూ.. పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

# తమిళనాట రాజకీయ ఉత్కంఠ..

**మొదటి మార్గం: డీఎంకే మిత్రపక్షాలతో పొత్తు** ప్రభుత్వ ఏర్పాటుకు అత్యంత సులువైన మార్గంగా డీఎంకే కూటమిలోని చిన్న పార్టీల మద్దతును కూడగట్టడాన్ని టీవీకే పరిశీలిస్తోంది. ఈ కూటమిలో కాంగ్రెస్‌కు 5, వామపక్షాలకు 4, ఐయూఎంఎల్‌కు 2, వీసీకేకు 2 సీట్లు ఉన్నాయి. ఈ పార్టీల మద్దతు లభిస్తే, టీవీకే సులభంగా మెజారిటీ మార్కును దాటగలదు. ఇప్పటికే కాంగ్రెస్, వామపక్షాలు, పీఎంకే వంటి పార్టీలతో టీవీకే చర్చలు ప్రారంభించినట్లు పార్టీ వర్గాల సమాచారం.

**రెండో మార్గం: మిశ్రమ కూటమి ఏర్పాటు** ఇక, రెండో ప్రత్యామ్నాయంగా డీఎంకే, ఏఐఏడీఎంకే కూటముల్లోని కొన్ని చిన్న పార్టీలను కలుపుకొని మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని టీవీకే భావిస్తోంది. ఈ ప్రణాళిక ప్రకారం టీవీకే (108), కాంగ్రెస్ (5), పీఎంకే (4), ఐయూఎంఎల్ (2), వీసీకే (2) పార్టీలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు. ఈ ఏర్పాటులో స్వల్ప మెజారిటీ ఉన్నప్పటికీ, మద్దతిచ్చే అన్ని పార్టీలకు కేబినెట్‌లో స్థానం కల్పించడం ద్వారా ప్రభుత్వాన్ని స్థిరంగా నడపవచ్చని టీవీకే నాయకత్వం యోచిస్తోంది.

**మూడో మార్గం: ఏఐఏడీఎంకే బాహ్య మద్దతు** రాజకీయంగా అత్యంత కీలకమైన మూడో మార్గం ప్రధాన ప్రత్యర్థి అయిన ఏఐఏడీఎంకే నుంచి బయటి మద్దతు తీసుకోవడం. ఏఐఏడీఎంకేకు 47 మంది సభ్యుల బలం ఉంది. ఆ పార్టీతో విస్తృత కూటమి కాకుండా కేవలం బయటి నుంచి మద్దతు తీసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఈ వ్యూహంలో భాగం. దీనివల్ల సంకీర్ణ ప్రభుత్వంలోని ఇబ్బందులు లేకుండా, అంతర్గత స్థిరత్వంతో పాలన సాగించవచ్చని టీవీకే భావిస్తోంది. అయితే, సైద్ధాంతికంగా భిన్న ధ్రువాలైన ఈ రెండు పార్టీల మధ్య ఈ ఏర్పాటు ఎంతవరకు సాధ్యమవుతుందనేది ఆసక్తికరంగా మారింది. రాబోయే కొద్ది రోజుల్లో తమిళ రాజకీయాలు ఏ దిశగా సాగుతాయో స్పష్టత రానుంది.

# బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

ఇది కేవలం ఓ పార్టీ ఓటమి కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కూనీ చేసే ప్రమాదకర పరిణామం అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. సంకుచిత రాజకీయ ప్రయోజనా లను పక్కనపెట్టి.. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణపై అన్ని పార్టీలు దృష్టి సారించాలని ఈ సందర్భంగా రాహుల్ పిలుపునిచ్చారు. 'ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. దేశ అస్తిత్వానికి సంబంధించిన సమస్య' అని ఆయన పేర్కొన్నారు. విపక్ష పార్టీల మధ్య అనైక్యత పెరుగుతున్న నేపథ్యంలో.. అది బీజేపీకి వరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో చోటుచేసుకున్న పరిణామాలు దేశ ప్రజాస్వామ్య వినాశనానికి సంకేతాలుగా పరిగణించాల్సిన అవసరం ఉందని రాహుల్ హెచ్చరించారు. విపక్షాలు పరస్పర విభేదాలను తగ్గించి, ప్రజాస్వామ్య రక్షణ కోసం ఒకే వేదికపైకి రావాలని సూచించారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా రాజకీయ పార్టీలన్నీ బాధ్యతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ప్రధాని పర్యటనలో భారీ భద్రత

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలను ఆయన సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో ప్రధానమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. దీంతో పాటు అదేరోజు బహిరంగసభలో పాల్గొననున్నారు. అందుకు అనుగుణంగా బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసుశాఖకు ప్రధాన కార్యదర్శి సూచించారు. బేగంపేట్ విమానాశ్రయం, హెలిప్యాడ్‌లతో పాటు అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక వాహనాలు ఏర్పాటు చేయాలని ఫైర్ సర్వీసెస్ శాఖ అధికారులను, అవసరమైన వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేయాలని, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి కాన్వాయ్ పర్యటించే మార్గాలలో రోడ్లను పరిశీలించాలని ఏ వైన మరమ్మత్తులు ఉంటే యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలని పోలీసు, ఉఊఓఅ, రోడ్లూ భవణాల శాఖల అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటించే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ప్రధానమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా చూడాలని సూచించారు. సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్, స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ , నవీన్ మిట్టల్, దానకిషోర్, వాణిప్రసాద్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, ఇంటిలిజెన్స్ అడిషనల్ డిజి అనిల్ కుమార్, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్లు విసి సజ్జనార్, రమేష్ , సుమతి,, ÷ర్ సర్వీసెస్ డీజీ, విక్రమ్ సింగ్ మన్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి, హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుధవారం 02 - 05 -2026

# చంద్రబాబు రైతుల గోడు పట్టదా

**మొక్కజొన్న రైతులకు క్వింటా 2,400 మద్దతు ధర ఇవ్వాలి**

**నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి**

**సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్)**

**బేతంచెర్ల మే 5 ( నందిపత్రిక ).** మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూసీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో బేతంచెర్ల మండల తహసిల్దార్ కార్యాలయం నందు నిరసన నిర్వహించి.అనంతరం తహశీల్దార్ నాగమణికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించిన అనంతరం సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న, ఏపీ రైతు సంఘం నాయకులు సోమన్న, నాగేశ్వరరావు లు మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, క్వింటా మొక్కజొన్నకు గరిష్ట మద్దతు ధరల ప్రకారం 2వేల 4 వందల రూపాయలకు కొనుగోలు చేయాలని, నంద్యాల జిల్లాలో రబీ సీజన్లో సుమారు15 వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని, మార్చి చివరి నుండే మొక్కజొన్న పంట మార్కెట్ కు వచ్చిందని, కేంద్ర ప్రభుత్వం క్వింటా మొక్కజొన్నకు 2వేల 4 వందలు రూపాయలు మద్దతు ధర ప్రకటించినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న పంటను కొనుగోలు చేసే విషయంలో ముందుకు రాకపోవడంతో వ్యాపారస్తులు సిండికేట్ గా మారి క్వింటా మొక్కజొన్నను 17 వందల లోపు కొనుగోలు చేస్తున్నారని , దీనివల్ల క్వింటాకు 7 వందలు చొప్పున ఎకరానికి 21వేల రూపాయలు నష్టం రైతులకు వస్తున్నది, మొక్కజొన్న పండించిన రైతాంగంలో చిన్న, సన్నకారు, కౌలురైతులే అధిక సంఖ్యలో ఉన్నారు,విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, దుక్కికోత,నూర్పిడి, ట్రాక్టర్ల అద్దెలు విపరీతంగా పెరిగిపోయాయని, కొన్ని ప్రాంతాల్లో కౌలురెట్లు కూడా పెరిగాయి, మార్కెట్లో లభిస్తున్న ధర చూస్తే కనీసం సాగు ఖర్చులు వస్తాయని గ్యారెంటీ కూడా కనిపించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తూ,మొక్కకొన్న రైతులు మార్కెట్లో అమ్ముకున్న ధరకు, మద్దతు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చెల్లించటానికి కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని కోరారు కానీ ఇంత వరకు అటు కేంద్ర ప్రభుత్వం గానీ,ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ మొక్కజొన్న కొనుగోలు చేయటానికి ఎటువంటి నిర్ణయం జరగలేదు,వ్యత్యాస ధర చెల్లించడానికి కూడా ఎటువంటి చర్యలు చేపట్టలేదు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేస్తున్నాయి. కానీ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం రైతుల గోడు పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, ఏపీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సోమన్న, నాగేశ్వరరావు,చంద్రమోహన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్,ఏవైఎఫ్ మండల కార్యదర్శి మధు, సిపిఐ,రైతు సంఘం నాయకులు ప్రదీప్,ఉదయ్,పూసల రాముడు, ధనుంజయ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## జిల్లావ్యాప్తంగా తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**-క్వింటా మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం రూ 2,400లకు కొనుగోలు చేయాలి**

**నంద్యాల ప్రతినిధి. మే 05 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లాలో మొక్కజొన్న రైతు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని. మొక్కజొన్న కింట్రా మద్దతు ధర 2400 కొనుగోలు చేయాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ శ్రీ వాణి కి డిమాండ్స్ తో కుడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి నాగరాముడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న మహానంది మండల రైతు సంఘం నాయకులు రాజా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో రబీ సీజన్లో సుమారు 13 జిల్లాలో 12.50 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారు. మార్చి చివరి నుండే మొక్కజొన్న పంట మార్కెట్ కు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం క్వింటా మొక్కజొన్నకు రూవ2,400లు మద్దతు ధర ప్రకటించింది, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న పంటను కొనుగోలు చేసే విషయంలో ముందుకు రాకపోవడంతో వ్యాపారస్తులు సిండికేట్ గా మారి క్వింటా మొక్కజొన్నను రూవ1,700లోపు కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల క్వింటాకు రూవ 700 చొప్పున ఎకరానికి రూవ21 వేల నష్టం వస్తున్నది. మొక్కజొన్న పండించిన రైతాంగంలో చిన్న, సన్నకారు, కౌలురైతులే గణనీయమైన సంఖ్యలో ఉన్నారని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, దుక్కి, కోత, నూర్పిడి, ట్రాక్టర్ల అద్దెలు విపరీతంగా పెరిగాయని , కొన్ని ప్రాంతాల్లో కౌలురెట్లు కూడా పెరిగాయి.

మార్కెట్లో లభిస్తున్న ధర చూస్తే కనీసం సాగు ఖర్చులు వస్తాయని గ్యారెంటీ కూడా కనిపించటం లేదని ఆవేదనతో అన్నారు.ఇటీవల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తూ మొక్కజొన్న రైతులు మార్కెట్లో అమ్ముకున్న ధరకు, మద్దతు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చెల్లించటానికి కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని పేర్కొన్నారని . కానీ ఇంతవరకు అటు కేంద్ర ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ మొక్కజొన్న కొనుగోలు చేయటానికి ఎటువంటి నిర్ణయం జరగలేదు, వ్యత్యాసం ధర చెల్లించడానికి కూడా ఎటువంటి చర్యలు చేపట్లేదు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేస్తున్నాయి. వెంటనే ఈ కింది డిమాండ్స్ ను అమలు చేయాలని సిపిఐ గా కోరుతున్నామని అన్నారు.1) రాష్ట్ర వ్యాప్తంగా తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.2) ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి క్వింటా మొక్కజొన్నను రూవ2,400లకు మార్కెఫెడ్, నా ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి.

3) ఇప్పటికే మార్కెట్లో అమ్ముకొని నష్టపోయిన రైతాంగానికి ధరల వ్యత్యాస పథకాన్ని అమలు చేయాలి. 4)కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల ప్రకారం మొక్కజొన్నను వ్యాపారస్తులు కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

## కోటప్పకొండ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి -సంతోష్ కుమార్

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి యువజన విద్యాసాంస్కృతిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు మంగళవారం సి.ఆర్ భవన్లో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గండాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 600 మంది యువజనులతో ఈ శిక్షణ తరగతులు కోటప్పకొండలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ శిక్షణ తరగతులు యువతలో రాజకీయ అవగాహన, సామాజిక బాధ్యత, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ముఖ్య వేదికగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ శిక్షణ తరగతుల్లో సినీ ప్రముఖులు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు, ప్రముఖ విద్యావేత్తలు, సామాజికవేత్తలు పాల్గొని యువతకు మార్గనిర్దేశనం చేయనున్నారని ఆయన తెలిపారు. అదనంగా, గ్రూప్ డిస్కషన్లు, వర్క్‌షాపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉద్యమ అనుభవాల పంచిక వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని చెప్పారు.అదేవిధంగా, నేటి పరిస్థితుల్లో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు యువత పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో యువతకు సరైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. 2026 నాటికి నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమై, నిరుద్యోగ రేటు సుమారు 7.7% వరకు పెరిగిందని, ఉపాధి కోసం యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే, 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఉద్యోగ హామీలు అమలు కాలేదని, నిరుద్యోగ భృతి ₹3,000 చెల్లింపులు సక్రమంగా జరగడం లేదని విమర్శించారు. విద్యా దీవెన, వసతి దీవెన వంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాల నిధులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీనిలబెట్టుకోలేకపోయారని, మెగా డీఎస్సీ ద్వారా 23,000 పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి తక్కువ పోస్టులతోనే సరిపెట్టారని విమర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ శ్రీరాములు, కె శ్రీనివాసులు మాట్లాడుతూ, కర్నూల్ జిల్లాలో నుండి పెద్ద సంఖ్యలో యువత ఈ శిక్షణ తరగతులకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో యువజనులను చైతన్యపరచి కోటప్పకొండకు తరలించే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.కర్నూల్ జిల్లాలో నుండి పెద్ద సంఖ్యలో యువత ఈ శిక్షణ తరగతులకుహాజరుకావాలని పిలుపునిచ్చారు. కోటప్పకొండలో జరుగుతున్న ఈ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు జిల్లా ఆఫీస్ బేరర్స్ బిసన్న రమేష్ హనుమేష్, నగర అధ్యక్షులు నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దయ్య, నగర నాయకులు అఖిల్, వీరయ్య, కళాఖర్ చంటి రవి తదితరులు పాల్గొన్నారు



## ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి - సీఐటీయు

**ఆత్మకూరు:** ఆశా లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, అన్ని రకాల సెలవులు, మట్టి ఖర్చులు ఇవ్వాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు భారతి, శాంతిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వైద్య అధికారి షహనాజ్ బేగం, ఎంపీహెచ్ఏఎఫ్ సుబ్బలచ్చమ్మ లకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలకు పని భారాన్ని తగ్గించాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని కాళీ పోస్టులు భర్తీ చేయాలని పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశాల సంఖ్యను పెంచాలన్నారు. మాత శిశు సంరక్షణ పేరుతో నియమింపబడిన ఆశ వర్కర్స్ తో ప్రభుత్వము ఎల్లవెల్లాల పనులు చేయిస్తున్నది గర్భవతులు బాలింతలు పసిపిల్లల ఆరోగ్య సంరక్షణకు మోటివేట్ చేస్తే చాలు అనే పేరుతో నియమించి అన్ని రకాలైన పనులు ఊపిరి సలపకుండా చేస్తున్నారు. సర్వేల పేరుతో పని భారాన్ని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. ఆశాలకు సంబంధం లేని సిబ్బంది చేయాల్సిన పనులు సైతం బలవంతంగా బెదిరించి చేస్తున్నారు. పండగలు తుఫానులు వరదలు, పరీక్షలు ఎన్నికల సందర్భంగా కూడా టీఏడీఏలు చెల్లించకుండా పనిచేయిస్తున్నారు. 20 ఏళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించడం లేదు కార్మికులుగా గుర్తించడం లేదు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు జరపడం లేదు అనారోగ్యం పాలైన కుటుంబంలో ఎవరికైనా సుస్థి చేసినా సెలవులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశ వర్కర్ల సంఖ్యను పెంచకుండా 2000 నుండి 5వేల జనాభా వరకు చాకిరి చేస్తున్నారు. సెలవు కావాలంటే అధికారుల దయ దక్షిణాల మీద ఆధారపడాల్సి వస్తుందన్నారు. పేద ప్రజలకు నిరంతరం సేవలందించే ఆశాల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆశా కార్యకర్తలకు గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలని, కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలి, ఆశల రిక్రూట్మెంట్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి పని భారాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి. వరలక్ష్మి, అపర్ణ, సులోచన, లక్ష్మీదేవి, సామక్క, జ్యోతి, లక్ష్మి బాయి, ఇందిరమ్మ, వెంకట రమణమ్మ, సంతోషమ్మ, పాల్గొన్నారు.



## బేతంచెర్ల మండలంలో రాజకీయాలపై మంత్రి లోకేష్ దృష్టి.



**బేతంచెర్ల మే 5 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలంలోని రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు మంత్రి నారా లోకేష్ ఆసక్తి కనబరిచారు. ఈ నేపథ్యంలో టీడీపీ మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య మంత్రి లోకేష్ ను కలిశారు.ఈ సందర్భంగా బేతంచెర్ల మండలంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు,వాటి ప్రభావం, ప్రజల్లో ఉన్న స్పందన వంటి అంశాలపై మంత్రి లోకేష్ ,టిడిపి బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్యతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ పరిస్థితులు ఎలా ఉన్నాయన్న దానిపై కూడా సమగ్రంగా చర్చించారు. అదేవిధంగా,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కార్యకర్తలతో సమన్వయం పెంచుకుని ముందుకు సాగాలని నాగయ్యకు మంత్రి సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని కూడా దిశానిర్దేశం చేశారు.ఈ భేటీతో మండల రాజకీయాల్లో మరింత చైతన్యం రావాలని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## డోన్‌ప్యాపిలి జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్ల సమగ్ర పరిశీలన
## రోడ్డు ప్రమాదాల నివారణకు బహుళ శాఖల సంయుక్త చర్యలు



**డోన్ .నంది పత్రిక. మే 05:**–రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో డోన్ జాతీయ రహదారి 44పై అధికారులు విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టారు. ఎంవిఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో డోన్ నుంచి ప్యాపిలి వరకు ఉన్న ప్రమాదకర ప్రాంతాలు (బ్లాక్ స్పాట్లు) గుర్తించి వాటిపై సమగ్ర పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా రహదారిపై వాహనాల రాకపోకలు, మలుపులు, వీక్షణ లోపాలు, సిగ్నలింగ్ సమస్యలు, రోడ్డు పరిస్థితులు వంటి అంశాలను అధికారులు నిశితంగా పరిశీలించారు. ప్రమాదాలకు దారితీసే కారణాలను గుర్తించి వాటి నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రోడ్డు మరమ్మతులు చేపట్టడం, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను బలోపేతం చేయడం వంటి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి, సిఐలు, ఆర్టీసీ నంద్యాల జిల్లా అధికారులు, ఆర్టీసీ డిఎం, ఎస్పైతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రహదారి భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం ప్రధాన లక్ష్యంగా ఉంచినట్లు వారు తెలిపారు.అలాగే డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, అధిక వేగంతో వాహనాలు నడపకూడదని, రహదారి భద్రతపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు సూచించారు.

## విలేకర్లపై దాడిని హత్యలు చేసినవారిని విచారణ లేకుండా వాట్ ఎన్కౌంటర్ చేయాలి .

**ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్**



**నంద్యాల ప్రతినిధి. మే 05 . (నంది పత్రిక ):**మర్డర్ చేసిన జగన్మోహన్ కుటుంబానికి 50 లక్షలు ప్రభుత్వం నిర్మించాలని అన్నారు .రాష్ట్రంలో ఎక్కడ చూసినా విలేకరులకు దాడులు హద్దు దాటి దాడిలు చేస్తుంటే ఏ ప్రభుత్వము కూడా ఇంతవరకు విలేకర్ల కోసం ఎటువంటి చర్యలు ముఖ్యంగా విలేకర్ల కోసం కోర్టు సపరేటుగా ఉండాలని అన్నారు.నీది ఏ పార్టీ తెలియదు నీది ఏ క్యాటరు తెలియదు మీ తండ్రి పేరు తెలియదు నీ పేరు తెలియదు కానీ నువ్వు ఎవరన్నది విలేకరి రాష్ట్రానికి రాష్ట్ర ప్రజల కల్లా నువ్వు గుర్తుండేలా చేసే విలేకరిని, అంత అలస అయిపోయాడు. విలేకర్ అంటే ఈ చరిత్ర రాసే వాడే విలేకరి రాజకీయం అధికారబలం అంగ బలం ధన బలం అన్ని ఉన్నవారు. ఒక వార్త రాసిన విలేకరిపై దాడులు చేయడం హత్యలు చేయడం దుర్బుశలాడడం అదేం పెద్ద పని కాదు ఒక విలేకరి అవాస్తవాలు దమ్ముండి రాసేవాడే అనుకుంటే పదో నష్ట దావా కేసులు వేసి అతని శపించవచ్చా అన్నారు. అంతేకానీ ఇలాంటి దాడులు చేసిన ఏ రాజకీయ పార్టీ చాలాకాలం మనుగడ చేసిన కాలం మనుగడ సాధించలేదు. చాలాకాలం మీడియా వల్ల విలేకరి వల్ల ఎన్నో పార్టీలు అధికారంలోకి వచ్చే దాని వల్లే అధికారం అధికారం పోయే సుమ విజ్ఞానాలు ఇలాంటి దాడులను గుర్తిస్తారని ఆలోచిస్తారని గట్టి చర్యలు ఇలాంటి దాడులను గుర్తిస్తారని రాజకీయ పార్టీలకు విలేఖరి వీడియో ముఖ్యంగా మీకు ఉంటే మీరు అనుకున్నది పేపర్లో కాలుస్తారు. టీవీలో కానొస్తారు. అలాంటి విలేకరిని మీడియాని చిన్న చూపు చూడడం మానుకోవాలని అన్నారు . ఈ సమావేశంలో వడ్డే శంకర్, వడ్డే మనోహర్, వడ్డే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పాసుపుస్తకాల పంపిణీ

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 5 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలో మంగళవారం రెవెన్యూ శాఖ భూపట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ పద్మావతమ్మ అర్హులైన లబ్ధిదారులకు రాజముద్ర తో కూడిన భూ పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. రైతులకు సంబంధించి మొత్తం 729 పాస పుస్తకాలలో, అందులో 131 టు పట్టా మార్పు చేయడం జరిగిందని తాసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి, కంచర్ల మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొని పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్ ప్రజా ప్రతినిధుల తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# విభిన్న ప్రతిభావంతులకు త్రీ వీలర్ స్కూటర్లు పంపిణీ



**మంత్రాలయం , మే 5, :-** మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తెదేపా కార్యాలయంలో మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి సూగురు , చిలకలడోణ గ్రామాలకు చెందిన విభిన్న ప్రతిభవంతులకు త్రీ వీలర్ స్కూటర్లు ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని ప్రశంసించారు.మంత్రాలయం నియోజకవర్గంలో మొత్తం 10 మందికి దివ్యాంగులకు సదుపాయం లభించిందన్నారు. అనంతరం లబ్ధిదారులు తమకు అందిన సహాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,మంత్రాలయం ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మున్సిపాలిటీకి నూతన డంప్ యార్డ్ పరిశీలన ఎమ్మెల్యే బుడ్డా



**ఆత్మకూరు మండలం నంది పత్రిక..** నంద్యాల జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ నూతన డంపింగ్ యార్డ్ స్థల పరిశీలనకు మున్సిపల్ అధికారులు సర్వే అధికారులతో కలిసి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షించారు అదేవిధంగా ఆత్మకూరు అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు అంశం అదే విధంగా గవర్నమెంట్ హై స్కూల్ గ్రౌండ్ నందు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు అంశాలపై చర్చించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆత్మకూరు టౌన్ అధ్యక్షుడు వేణుగోపాల్ మండల అధ్యక్షులు ఆర్ రవీంద్రబాబు టిడిపి సీనియర్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి అదలాపురం భాష నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన... ఎమ్మెల్యే

### ఎన్నికల హామీ మేరకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు

### రైతుల భూములకు భరోసా ఇచ్చేందుకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు



**జూపాడుబంగ్లా : మే :5: (నంది పత్రిక )** మండల పరిధిలోనితర్తూరు గ్రామంలో "మీ భూమి – మీ హక్కు" ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య హాజరయ్యారు. రైతులకు ప్రభుత్వ రాజముద్ర తో కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను మంగళవారం రైతులకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు కల్పించడమే కాకుండా, భూ రికార్డుల విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని అన్నారు. రైతులకు క్యూఆర్ కోడ్, విశిష్ట సంఖ్య ఉన్న, మీ భూమి...మీ హక్కు పేరట రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. రైతే రాజు, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే నమ్మకంతో కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు,తర్తూరు దేవస్థాన కమిటీ చైర్మన్ మందడి నారాయణరెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, తర్తూరు రమణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, జంగాల పెద్దన్న, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీప్రసన్నారెడ్డి, పగిడాల మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, డిప్యూటీ తాసిల్దార్ ఎన్. నాగన్న, వీఆర్వో, వీఆర్ఏలు,సచివాలయ సిబ్బంది, టిడిపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్సిడీరాయితీపై వ్యవసాయ పనిముట్లు

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 5 :** వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈనెల 5వ తేదీ నుండి 19వ తేదీ వరకు రైతులు సీడ్. ఏపీ. జి ఓ వి. ఇన్ ఇన్ / ఎఫ్ఎం అను వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, హార్వెస్టర్లు,బేలర్లు,తైవాన్ స్ప్రేయర్లు,ట్రాక్టర్ దుక్కు, దమ్ము సెట్లు, రోటోవేటర్లు,పవర్ విడర్లు , పవర్ టిల్లరు తదితర వ్యవసాయ పనిముట్లు రాయితీతో రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చిన్న సన్న కారు రైతులు మహిళా రైతులు ఎస్సీ ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీతో, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీతో ఎస్ఎంఏఎం పథకం కింద వ్యవసాయ యాంత్రీకరణ అందించనున్నట్లుగా పేర్కొన్నారు. వ్యవసాయ భూమి కలిగి లేదా ఆర్ఓఆర్ భూమి కలిగిన రైతులు మాత్రమే ఇందుకు అర్హులని పేర్కొన్నారు. 2024- 25 సంవత్సరానికి సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు పొందిన రైతు కుటుంబాలు అనర్హులని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతులకు లాటరీ పద్ధతి ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్ సమక్షంలో ఎంపిక చేయడం జరుగుతుందని ఆసక్తి కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో కోరారు. మరింత సమాచారం కొరకు స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని ఏవో పేర్కొన్నారు.



# ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి - సీఐటీయు





**కొత్తపల్లి – నంది పత్రిక :** ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, అన్ని రకాల సెలవులు, మట్టి ఖర్చులు ఇవ్వాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్( సిఐటియు) డిమాండ్ చేశారు మండలంలోని గోకవరం కొత్తపల్లి పీహెచ్సీలో ఆశ వర్కర్ల నిరసన చేసి మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఉమామహేశ్వరి లలితమ్మ జయమ్మ మాట్లాడుతూ ఆశాలకు పని భారాన్ని తగ్గించాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని కాళీ పోస్టులు భర్తీ చేయాలని పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశాల సంఖ్యను పెంచాలన్నారు. మాత శిశు సంరక్షణ పేరుతో నియమింపబడిన ఆశ వర్కర్స్ తో ప్రభుత్వము ఎల్లవెల్లాల పనులు చేయిస్తున్నది గర్భవతులు బాలింతలు పసిపిల్లల ఆరోగ్య సంరక్షణకు మోటివేట్ చేస్తే చాలు అనే పేరుతో నియమించి అన్ని రకాలైన పనులు ఊపిరి సలపకుండా చేస్తున్నారు. సర్వేల పేరుతో పని భారాన్ని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. ఆశాలకు సంబంధం లేని సిబ్బంది చేయాల్సిన పనులు సైతం బలవంతంగా బెదిరించి చేస్తున్నారు. పండగలు తుఫానులు వరదలు, పరీక్షలు ఎన్నికల సందర్భంగా కూడా టీఏడీఏలు చెల్లించకుండా పనిచేయిస్తున్నారు. 20 ఏళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించడం లేదు కార్మికులుగా గుర్తించడం లేదు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు జరపడం లేదు అనారోగ్యం పాలైన కుటుంబంలో ఎవరికైనా సుస్తి చేసినా సెలవులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశ వర్కర్ల సంఖ్యను పెంచకుండా 2000 నుండి 5వేల జనాభా వరకు చాకిరి చేస్తున్నారు. సెలవు కావాలంటే అధికారుల దయ దక్షిణాల మీద ఆధారపడాల్సి వస్తుందన్నారు. పేద ప్రజలకు నిరంతరం సేవలందించే ఆశాల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆశా కార్యకర్తలకు గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలని, కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలి, ఆశల రిక్రూట్మెంట్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి పని భారాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి ప్రవీణ సుజాత శాంతకుమారి సుబ్బమ్మ శేషమ్మ సరోజ జయమ్మ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మస్తాన్ వలి జన్మదిన వేడుకలు



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ సూచన మేరకు ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ ప్రజల మన్ననలు పొందిన నాయకుడు మస్తాన్ వలి అని కొనియాడారు. సామాజిక న్యాయం సేవా దృక్పథం నాయకత్వంలో ఆయన చూపిన నిబద్ధత, యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మైనార్టీల అభివృద్ధి కోసం సమాజంలో సమానత్వం కోసం ఇలాంటి నాయకుల సేవలు అమూల్యమని ఆయన తెలిపారు. మస్తాన్ వలి ఆయురారోగ్యాలతో మరింత ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూర్ అహ్మద్, ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం సుంకన్న, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వశీ భాష, యూత్ నాయకులు డాక్టర్ బి అతీఫ్ అలీఖాన్ మొదలగు వారు పాల్గొన్నారు.

# సంతజూటూరులో పోలీసులు, అధికారుల పర్యటన



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 5:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎస్సై జగన్మోహన్, ఏఎస్ఐ మహబూబ్ భాష, పోలీసులు , పెద్దదేవలాపురం, సంత జుటూరు, నారాయణ పురం, చిన్నదేవలాపురం సచివాలయాలకు సంబంధించిన మహిళా పోలీసులు , డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం, పంచాయతీ సిబ్బంది పర్యటించారు. ఎస్సీ కాలనీలో తన ఇంటికి నీరు రావడం లేదని, ఇందుకు కాలనీలో కొందరు వ్యక్తులు, విద్యుత్ మోటార్లు వేసుకోవడమే కారణమని పేర్కొంటూ గ్రామానికి చెందిన ఓ న్యాయవాది సంబంధిత అధికారులకు గత ఏడాది డిసెంబర్ నెలలో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పలుమార్లు పంచాయతీ శాఖకు చెందిన అధికారులు ఎస్సీ కాలనీలో పర్యటించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ కారణంగా మండల పరిషత్ అధికారులు పోలీసులను సంప్రదించడంతో, ఎస్ఐ జగన్మోహన్ పోలీస్ సిబ్బందితో ఎస్సీ కాలనీకి చేరుకున్నారు. ఎస్సీ కాలనీలోని రోడ్డు వెంట చెట్ల కొమ్మలు అడ్డుగా ఉండటంతో వాటిని తొలగించారు. విద్యుత్ మోటార్లను కుళాయిలను అధికారులు తొలగించే ప్రయత్నం చేస్తుండగా కాలనీవాసులు ఈ విషయంపై అభ్యంతరం చెప్పారు. విద్యుత్ మోటార్లు తొలగిస్తే తమ పరిస్థితి ఏమిటని కాలనీవాసులు పోలీసులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఈ విషయంపై తాము కూడా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో అధికార యంత్రాంగం దిక్కుతోచని పరిస్థితిలో ఉండిపోయారు. ఈ విషయంపై జోక్యం చేసుకొని ఎస్ఐ జగన్మోహన్ మాట్లాడుతూ, కాలనీవాసులు అందరూ కలిసి మండల పరిషత్ అధికారుల వద్ద శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.

# పాఠ్యపుస్తకాలు, యూనిఫాం,అమ్మకాలు జరుపుతున్న ,ప్రైవేట్, కార్పొరేట్ ,విద్యాసంస్థలపై చర్యలుతీసుకోవాలి :

### ఏఐఎస్ఎఫ్

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో కర్నూలు డీఈవో కార్యాలయంలోని ఏ.డి. కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న, మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేట్ ,కార్పొరేట్, విద్యాసంస్థలు విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ విద్యాశాఖ అధికారులు ఎంత చెప్పినా ఏ మాత్రం పట్టించుకోకుండా యతెచ్చగా విద్యా వ్యాపారం తో పాటు పాఠ్యపుస్తకాలు యూనిఫాంలు, షూష్ పాఠశాలలోనే అమ్ముతూ ఉన్నారని అది కూడా తక్కువ రేట్లు దొరికేటువంటి వాటిని కూడా 5000 మొదలుకొని 15 వేల దాకా అమ్ముతూ ఉన్నారని దీనివల్ల విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పడతా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వాటిని బయట తీసుకోవచ్చు అంటే ఏమాత్రం పట్టించుకోకుండా బయటకొనేటువంటి పుస్తకాలు యూనిఫామ్లు షూస్ మా పాఠశాలలో పనిచేయవని లోపలికి అనుమతించమని విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని డబ్బు రూపంలో జలకల్లా పట్టిపీడుస్తూ ఉన్నారని ఇటువంటి పాఠశాలల వల్ల అనేకమంది విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడతా ఉన్నారని, ఈ విధంగా చూసుకుంటే పాఠ్యపుస్తకాలకు డబ్బుల రెక్కలు వచ్చిపేదవాడు , మధ్య తరగతి వారు చదువుకునేటువంటి అవకాశాలు లేకుండా పాఠ్యపుస్తకాలు అధిక రేట్లతోటి పైపైకి ఎగిరిపోతున్నాయని రాష్ట్ర విద్యాశాఖ చట్ట ప్రకారం అటువంటి అమ్మకాలు పాఠశాలలో నిర్వహించకూడదు అని నిబంధనలు ఉన్న వాటిని ఏ మాత్రం పట్టించుకోకుండా కర్నూలు జిల్లాలో అనేక ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు యతీయచ్చగా వ్యాపారం బట్టల వ్యాపారం పుస్తకాల వ్యాపారం పాఠశాలల్లోనే ఒక గదిలో జరుపుతున్నారని ఇటువంటివి గతంలో డిఇఓ కి ఎంఈఓ లకు ఎన్నిసార్లు విన్నవించి ప్రత్యక్షంగా పాఠశాలల్లో ఉన్నటువంటి పాఠ్యపుస్తకాలను చూపించిన అప్పుడు ఉన్నటువంటి అధికారులు ఆ పాఠశాలలకు చలానాలు వేసి చేతులు దులుపుకున్నారని దానితో ఇప్పటికి కూడా పాఠశాలల్లో ఎలాంటి మార్పు రాలేదని అలా విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నటువంటి పాఠశాలలకు చలానాల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు లేని పరిస్థితులలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలోన విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు యస్ . అభి సి .అశోక్ నాయకులు అరవింద్,నాని, తదితరులు పాల్గొన్నారు.



# విశ్వ కళ్యాణ కారకం రామాయణ పఠనం

**వెల్దుర్థి. మే 05 . (నంది పత్రిక ):** ఆదికవి వాల్మీకి ప్రపంచానికి అందించిన పరమ కళ్యాణ కారకమైన గ్రంథం శ్రీమద్రామాయణమని, రామాయణంలోని ప్రతి అంశము ఈనాటికీ మానవులందరికీ మార్గదర్శనీయాలుగా ఉన్నాయని, శ్రీరామచంద్రుని సుగుణాలు, ధర్మ నిర్వహణ ఆచంద్ర తారార్కము అనుసరణీయాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యక్రమనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధార్మిక కార్యక్రమాలు వెల్దుర్తి మండలం మల్లేపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో మంగళవారం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు శ్రీమద్రామాయణ ప్రాముఖ్యంపై ధార్మిక ఉపన్యాసకులు సాహితీవేత్త కవి రాజహంస డాక్టర్ తొగట సురేశ్ బాబు ప్రవచించారు. ఉపన్యాసకులు మాట్లాడుతూ రామాయణము అన్నదమ్ముల అనుబంధానికి, భార్యాభర్తల అనురాగానికి, పాలకుల ధర్మ నిర్వహణకు, మానవుని పురుషార్థ సాధనకు అవసరమైన అన్ని అంశాలను తెలియజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరునగరి రంగస్వామి, గ్రామ పెద్దలు కారం రామిరెడ్డి, భజన మండలి అధ్యక్షులు కె. రుక్మాంగధ రెడ్డి, హార్మోనిష్టు గొల్ల చిన్నయ్య, భజన మండలి సభ్యులు తబలిస్ట్ టి. రామాంజనేయులు, వి. శేఖర్, భాష్యం శీలయ్య, చిన్న మాధన్న, సూర మాదన్న, ఎల్లయ్య, వి. రామకృష్ణ, సుంకన్న, చిన్న గోవింద రెడ్డి, బి. మద్దిలేటి, యం. చిన్న రాముడు, పి. సిద్దయ్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# జిల్లా ఆర్థిక వృద్ధి లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

**వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఆశించిన పురోగతి లేదు**
**సేవా రంగం పనితీరు తక్కువడ**
**మెరుగుదలపై దృష్టి అవసరం**
**వృద్ధిరేటును రూ. 50,711 కోట్లకు పెంచే లక్ష్యం**
**తలసరి ఆదాయం పెంపుకు శాఖల సమిష్టి కృషి అవసరం**
**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**




**నంద్యాల బ్యూరో, మే 05(నంది పత్రిక):-** జిల్లాలో ఆర్థిక వృద్ధి లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని వందేమాతరం సమావేశ మందిరంలో ఆర్థిక వృద్ధి లక్ష్యాల సాధనపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా సుమారు రూ. 20,395 కోట్ల ఆదాయం సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. ఇందులో ఉద్యానవనం 37%, పశు సంవర్ధక శాఖ 32%, వ్యవసాయం 21%, మత్స్యశాఖ 4%, అటవీశాఖ 3% వాటా కలిగి ఉన్నాయని వివరించారు. గత సంవత్సరం రు. 16,000 కోట్ల ఆదాయంతో పోలిస్తే ఈ సంవత్సరం లక్ష్యం పెంచినప్పటికీ, ప్రస్తుతం సాధన ఆశించిన స్థాయిలో లేదని, కేవలం సుమారు 9.88% వృద్ధి మాత్రమే నమోదైందని తెలిపారు. పారిశ్రామిక రంగంలో 2024-25లో రు. 7,894 కోట్ల ఆదాయం సాధించగా, 2025-26లో రు.13,286 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. తయారీ రంగం, నిర్మాణ రంగం, గనులు మరియు విద్యుత్ రంగాలు ఆశించిన స్థాయిలో పురోగతి సాధించకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమల అభివృద్ధి సక్రమంగా లేకపోతే జిల్లా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. సేవా రంగానికి సంబంధించి 2024-25లో రు.17,999 కోట్ల సాధనతో 11.77% వృద్ధి నమోదు చేసినప్పటికీ, ఇతర రంగాలతో పోలిస్తే ఇది తక్కువగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే ఏడాదిలో కనీసం 15% వృద్ధిని సాధిస్తూ రు. 20,800 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. జిల్లా స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీడీపీ)ను 2024-25లో రు. 43,694 కోట్ల నుండి 2025-26లో రు. 50,711 కోట్లకు పెంచాలని, తలసరి ఆదాయాన్ని రు. 2,05,327 నుండి రు. 2,35,209కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం వృద్ధి రేటు 10% వద్దే ఉండటం గమనార్హమని, నిర్దేశించిన 15% లక్ష్యాన్ని చేరుకోవడానికి అన్ని శాఖలు మరింత కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కీలక పనితీరు సూచికల (కేపీఐ లు ) నమోదు విషయంలో నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు అదే సంవత్సరంలో నమోదు కావాలని, ఆలస్యం చేస్తే అవి పాత లెక్కల్లోకి వెళ్లిపోతాయని తెలిపారు. వివిధ శాఖలకు కేటాయించిన గ్రేడింగ్‌లో బి-గ్రేడ్ మరియు సి-గ్రేడ్ వచ్చిన విభాగాలపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పనితీరును మెరుగుపరచుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పంట బీమా, ఉత్పాదకత, కౌలు రైతులకు రుణాలు, పాఠశాల మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సేవలు, పోలీసు శాఖలో కేసుల పరిష్కారం వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి పెరగడం అత్యంత ముఖ్యమని, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కనీసం 80% దాటేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొన్ని శాఖల్లో ప్రజల అసంతృప్తి అధికంగా ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో శుభ్రత, మౌలిక సదుపాయాలు, సేవల నాణ్యత మెరుగుపరచడంలో సంబంధిత అధికారులు మరింత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి సమీక్షలో జిల్లా స్థానం మెరుగుపడేలా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని, లక్ష్య సాధనలో ఎటువంటి రాజీ ఉండదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఓ ఓబులేసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డోన్ రైల్వే స్టేషన్ లో అభాగ్యులకు నూతన వస్త్రులు పంపిణీ



**డోన్. మే 05 . (నంది పత్రిక ):** ప్రార్థన సమయం నిర్వాహకుడు జానప్రభాకర్ పుట్టినరోజు శుభ సందర్భంగా డోన్ రైల్వే స్టేషన్ లో ఉన్న అభాగ్యులకుఅనూతన వస్త్రములు పంపిణీ చేశారు.ఎవరో ఒకరు ఏదో ఒక సందర్భంలో సహాయం చేస్తారు అని నిసహాయులు ఎందరో ఎదురు చూస్తూ ఉంటారు.నీవేలి ఎందుకు కాకూడదు దేవుడు మనకు ఇస్తున్నాడు అంటే మనము బ్రతుకుతూ మన చుట్టూ ఉన్న పేదలను జ్ఞాపకం చేసుకోవాలని. దాతల సహాయ సహకారాలతో గత 26 సంవత్సరాలు నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేయుచున్నట్లు జానా ప్రభాకర్ తెలిపారు.

## 6 వ తేదీ న నంద్యాల జిల్లా టీడీపీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ

**ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**



**నంద్యాల సిటీ బ్యూరో మే 5 ( నంది పత్రిక )** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చిహ్నంగా నంద్యాల పట్టణంలో నూతనంగా నిర్మించనున్న నంద్యాల జిల్లా టీడీపీ కార్యాలయ భూమి పూజ కార్యక్రమం ఈనెల 6వ తేదీన నూనెపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమ ఏర్పాట్లను మంగళవారం రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నందికొట్కూరు టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి కలిసి క్షేత్రస్థాయిలో సమీక్షించారు. కార్యాలయ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి సంబంధించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నాయకులు అధికారులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని వారు తెలిపారు . ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, ప్రభుత్వ నామినేటెడ్ పదవులు పొందిన ప్రముఖ నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. నంద్యాల జిల్లా నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ భూమి పూజ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో పార్టీకి శాశ్వత భవనం అందుబాటులోకి రావడం ద్వారా పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని వారు అన్నారు.



## మే 10 వ తేదీ న నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**పురుషులు , మహిళల ప్రత్యేక విభాగాలలో నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక**



**నంద్యాల సిటీ బ్యూరో మే 5 ( నంది పత్రిక )** ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10 వ తేదీ , ఆదివారం ఉదయం 9 గంటల కు టెక్కే లో భరతమాత గుడి ఎదురుగా ఉన్న నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నంద్యాల జిల్లా స్థాయి టీం విభాగం పురుషులు మరియు మహిళలకు ప్రత్యేక విభాగాలలో చెస్ పోటీలు ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్, కె.వి.ఆర్ హాస్పిటల్ ప్రముఖ ఎముకల, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.రాజశేఖర్ రెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ ఆనంద గుప్తా, కరస్పాండెంట్ కృష్ణ సాయి రోహిత్ ల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్.జి.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు మే నెలలో బాపట్లలో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

## ఎగ్ కార్ట్ లను పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల సిటీ బ్యూరో మే 5 ( నంది పత్రిక )** నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (సివిఏపియు) కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెప్మా మరియు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన ఎగ్ కార్ట్ ల పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన స్వయం ఉపాధి పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు మంత్రి ఫరూక్ 'ఎగ్ కార్ట్' లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు మరియు మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ ఎగ్ కార్ట్ ల ద్వారా లబ్ధిదారులు స్వయం ఉపాధి పొంది తమ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, సిటీ మిషన్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, యంగ్ ప్రొఫెషనల్ చెన్నయ్య, మున్నా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## మొక్కజొన్న రైతులను వెంటనే ఆదుకోండి కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలి



**ప్యాపిలి. మే 05 . (నంది పత్రిక ):** మొక్కజొన్న రైతులను వెంటనే ఆదుకోండి కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాల సిపిఐ మండల కార్యదర్శి జె. మహేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్యాపిలి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి. భారతి కి వినతిపత్రం అందజేశారు.రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని సిపిఐ ప్యాపిలి మండల కార్యదర్శి జె. మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు.రబీ సీజన్‌లో సుమారు 13 జిల్లాల్లో 12.50 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగినప్పటికీ, రైతులకు గిట్టుబాటు ధర అందడం లేదని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం క్వింటా మొక్కజొన్నకు రూ. 2,400 మద్దతు ధర ప్రకటించినప్పటికీ, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి రూ. 1,700 లోపు ధరలకు కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. దీనివల్ల రైతులకు క్వింటాకు సుమారు రూ. 700 నష్టం, ఎకరానికి రూ. 21,000 వరకు నష్టం వస్తోందని పేర్కొన్నారు.విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలి ఖర్చులు విపరీతంగా పెరిగిన పరిస్థితిలో, రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాని దుస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలో మద్దతు ధరల ప్రకారం కొనుగోళ్లు జరుగుతుండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం నిర్లక్ష్యం కొనసాగుతోందని విమర్శించారు.ఈ నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ పార్టీ తరపున ఈ క్రింది డిమాండ్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి క్వింటా మొక్కజొన్నను రూ. 2,400లకు మార్క్ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి.ఇప్పటికే తక్కువ ధరలకు అమ్ముకొని నష్టపోయిన రైతులకు ధరల వ్యత్యాసాన్ని చెల్లించాలి.వ్యాపారస్తులు మద్దతు ధరలకన్నా తక్కువకు కొనకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.ఈ డిమాండ్లపై స్పందించకపోతే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు పట్టణ కార్యదర్శి పి.వెంకటేష్, మనోహర్, రమేష్, సురేషు, రవి, చందు, శీను,పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ల హక్కుల రక్షణ మన అందరి బాధ్యత

**- నంద్యాల ఆర్డీవో విశ్వనాథ**

**నంద్యాల సిటీ బ్యూరో మే 5 ( నంది పత్రిక )** వృద్ధాప్యంలో తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవడం పిల్లల కనీస బాధ్యతని, వారి హక్కులకు భంగం కలిగితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నిశాంత్ భవన్‌లో స్టాంపు రైటర్లతో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లు తమ ఆస్తిని పిల్లల పేరిట రాసేటప్పుడు (గిఫ్ట్ డీడ్ లేదా సెటిల్మెంట్ డీడ్), సదరు పత్రంలో తమ బాగోగులు చూసుకోవాలనే స్పష్టమైన షరతును పొందుపరిచేలా స్టాంపు రైటర్లు వృద్ధులకు సూచించాలని పేర్కొన్నారు ఆస్తి రాసిచ్చిన తర్వాత పిల్లలు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం ఆ ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకునే అధికారం వృద్ధులకు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. స్టాంపు రైటర్ల పాత్ర: ఆస్తుల రిజిస్ట్రేషన్ సమయంలో స్టాంపు రైటర్లు కేవలం డాక్యుమెంట్లు రాయడమే కాకుండా, వృద్ధుల ప్రయోజనాలను కాపాడే విధంగా వారికి చట్టపరమైన అవగాహన కల్పించాలని కోరారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వీలునామా లేదా ఆస్తి దస్తావేజులు రాసేటప్పుడు వృద్ధుల సంరక్షణ బాధ్యతను డాక్యుమెంట్‌లో చేర్చడం తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులు, స్టాంపు రైటర్ల సంఘం నాయకులు రమేష్, ఫరూక్, మాలి బాషా తదితరులతో పాటు సీనియర్ సిటిజన్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## బండి ఆత్మకూరులో భూముల బహిరంగ కౌలు వేలం

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 5 :** బండి ఆత్మకూరులో బుధవారం శ్రీ లక్ష్మీ జనార్ధన, ఆంజనేయస్వామి దేవస్థానములకు సంబంధించిన భూములను కౌలు నిమిత్తమై బహిరంగ వేలం ను నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహణాధికారి ఏ నాగ ప్రసాద్ పేర్కొన్నారు. వేలంపాటలో పాల్గొన దలచినవారు వెయ్యి రూపాయల డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని పేర్కొన్నారు. 2026-27 వరకు కౌలు సవాలు పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. దేవస్థానమునకు పాత బకాయిలు ఉన్నవారు, దేవస్థానం పై దావాలు వేసిన వారు, పాటలో పాల్గొనరాదని పేర్కొన్నారు. ఏ కారణము తెలుపకయే పాట వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకు గాని కార్యనిర్వహణ అధికారికి పూర్తి అధికారం ఉంటుందని తెలిపారు.

## అనారోగ్యంతో మృతి చెందిన వీఆర్ఏ..



**జూపాడు బంగ్లా, మే :5: (నంది పత్రిక ):** మండల పరిధిలోని మండలం గ్రామ రెవెన్యూ సహాయకులు గా పనిచేస్తున్న బోయ వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. వీఆర్ఏ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న జూపాడుబంగ్లా తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్,డిప్యూటీ తాసిల్దార్ నాగన్న సిబ్బందితో కలిసి మృతుని కుటుంబాన్ని పరమార్శించి మృతునికి నివాళులు అర్పించారు. అనంతరం మృతిని సతీమణి కి మట్టి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందించే రూ ఇరవై ఐదు వేలు అందజేశారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుండి అందించే సహాయాన్ని అందించి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు.

## పెరిగిన పత్తి ధరలు

**క్వింటాకు రూ.800 పైగా ధర జంప్**

కర్నూలు జిల్లా ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధరలు భారీగా పెరిగాయి. పదిహేను రోజుల్లో పత్తిధర క్వింటాకు రూ.800 పైగా ధర పెరిగింది. ఇప్పటికే పత్తి సీజన్ ముగియడంతో అరకొర పత్తి రైతులు విక్రయానికి తీసుకొస్తుండడంతో వ్యాపారుల మధ్య పోటీ నెలకొనడంతో ధరలు పెరగడానికి కారణమైందని వ్యాపారులు చెబుతున్నారు.

## గుర్రప్పగారిపల్లిలో శిఖర కలశ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహణ



**పోరుమామిళ్ల మే 5 (నంది పత్రిక ):**బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం గుర్రప్పగారిపల్లిలో శ్రీ శ్రీ శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత్ సమేత శిఖర కలశ నాగదేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. వేలాది మంది భక్తుల సమక్షంలో ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహోత్సవానికి మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, మాజీ జెడ్పిటిసి దేశాయ్ శారదమ్మ, డాక్టర్ మార్కా రెడ్డి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడిన నాగార్జున రెడ్డి, ఈ ప్రాంతంలో గ్రామస్తులు పార్టీలకు, కుల మతాలకు అతీతంగా కలిసికట్టుగా నూతన దేవాలయాన్ని నిర్మించుకోవడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామ ఐక్యతకు మంచి ఉదాహరణగా నిలుస్తుందని తెలిపారు. గ్రామస్తులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



## విజయవంతంగా 150 మంది పిల్లలకు ఉచితవడుగుల కార్యక్రమం.



**నందికొట్కూరు మే 5 ( నంది పత్రిక)** పేద ముస్లిం కుటుంబాల కోసం నిర్వహించిన ఖత్నా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని అవాజ్ కమిటీ తాలూకా అధ్యక్షులు సలాం ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని ముబారక్ షాది ఖానా ఫంక్షన్ హాల్ నందు ముఫ్తి అబ్దుల్ రెహమాన్ సాహెబ్ ప్రార్థనలతో ఖత్నా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నియోజవర్గంలోని పలు గ్రామాల నుంచి ముస్లిం కుటుంబాల ప్రజలు తరలివచ్చారు. కార్యక్రమం ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఒడుగులతోపాటు మందులు కూడా పంపిణీ చేయడం జరిగిందని మంచి అనుభవం గల వైద్యులచే కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు.ఒడుగులు చేయించుకోవడానికి స్తోమత లేని నిరుపేదల కోసం ఈ కార్యక్రమం కొనసాగుతూ ఉంటుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది బాలులకు విజయవంతంగా వడుగులు చేయించామని తెలిపారు. ఆవాజ్ సభ్యులందరి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం విజయవంతమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ నాయకులు సౌదీ చాంద్ భాషా, తాలూకా నాయకులు మహబూబ్ బాషా, ఆవాజ్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్లా, కార్యదర్శి రఫీ, ఆవాజ్ సభ్యులు అజ్మతుల్లా బేగ్, మాభాష, అబ్దుల్లా, వలి, కల్పతుల్లా, అబ్దుల్, మునీర్, కలాం, హకీమ్, మునావర్, ఆదం, చాంద్ భాషా, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

**నందిపత్రిక –డోన్** డోన్ పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో మంగళవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. డోన్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

**ప్రజలకు తాగునీరు అందించడం అత్యవసరం** చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా మండుతున్న తరుణంలో బాటసారులకు, సామాన్య ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛందంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం వల్ల ప్రజలకు ఎంతో ఉపశమనం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు



# పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి వేగం

### మే నెల లక్ష్యాల మేరకు పంపిణీ పూర్తి చేయాలి: సీసీఎల్ఏ

**నంద్యాల బ్యూరో, మే 05(నంది పత్రిక):–** జిల్లాలో ఈ నెలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ జి. జయలక్ష్మితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె ఈ విషయాన్ని వివరించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి రీ–సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారం, పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, రెవెన్యూ క్లినిక్‌ల నిర్వహణ తదితర అంశాలపై సీసీఎల్ఏ జి. జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు ల్యాండ్ అండ్ సర్వే విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ, మే నెలకు కేటాయించిన లక్ష్యాల మేరకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ నెలలో పంపిణీ చేయాల్సిన పాస్ పుస్తకాల కోసం రైతుల వివరాలు, భూమి విస్తీర్ణం తదితర సమాచారాన్ని ముందుగానే సిద్ధం చేసుకుని, ప్రచురణకు ముందు అన్ని వివరాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. అలాగే, 22ఏ భూ సమస్యల పరిష్కారంలో భాగంగా నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములకు సంబంధించిన మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి ఈ–కేవైసీ ప్రక్రియను పూర్తి చేసి, రైతులకు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 22ఏ భూ సమస్యలకు సంబంధించిన



దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లలో వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు స్వయంగా పరిశీలించి, దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.

# డోన్‌లో ఘనంగా 5జి స్మార్ట్‌ఫోన్ల పంపిణీ





### డిజిటల్ విప్లవంతోనే గ్రామీణాభివృద్ధి - ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

**నందిపత్రిక –డోన్** గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలను బలోపేతం చేయడం పరిపాలనలో పారదర్శకత పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పొదుపు సంఘాల విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ బుక్ కీపర్లకు 5జి స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, సిబ్బందికి స్మార్ట్‌ఫోన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా గ్రామ స్థాయిలో పనితీరులో వేగం, సమర్థత పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా 5జి సాంకేతికతతో కూడిన ఈ ఫోన్లు బుక్ కీపర్ల పనితీరును గణనీయంగా మెరుగుపరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. “స్వయం సహాయక సంఘాల డేటా నమోదు, లావాదేవీల పర్యవేక్షణ ప్రభుత్వ పథకాల అమలులో ఈ పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయి. డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, సకాలంలో అందుతాయి. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, స్వయం సహాయక సంఘాల బలోపేతం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ స్మార్ట్‌ఫోన్లు మహిళల్లో డిజిటల్ విజ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా, బ్యాంకింగ్ సేవలను సులభతరం చేస్తాయని కొత్త ఉపాధి అవకాశాలను అన్వేషించడంలో తోడ్పడతాయని వివరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి చేరడంలో బుక్ కీపర్ల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించాలి.ప్రభుత్వం అందించిన సాంకేతిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు సేవ చేయాలి. నమోదు ప్రక్రియలో తప్పులు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి.

**ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త** ప్రభుత్వం అనే నినాదంతో ప్రతి కుటుంబంలో ఒకరు స్వయం ఉపాధి వైపు అడుగులు వేసేలా ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.పొదుపు మహిళలు, యువత ఈ అవకాశాలను ఉపయోగించుకుని వ్యాపార రంగంలో రాణించి ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్, బుక్ కీపర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధి, సమన్వయంతో పనిచేసి నగర అభివృద్ధికి పాటు పడాలి

### జిల్లా కలెక్టర్, కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. శ్రీధర్ చెరుకూరి కమలాపురం ఎమ్మెల్యే తోకలిసి నియోజకవర్గ రూరల్ ప్రాంతాల అభివృద్ధిపై సమీక్ష



**కడప, బ్యూరో చీఫ్ మే 5:నంది పత్రిక** చిత్తశుద్ధితో, సమన్వయంతో, ప్రణాళిక బద్దంగా పనిచేసి.. కడప నగర అభివృద్ధికి పాటు పడాలని జిల్లా కలెక్టర్, కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. జిల్లా కలెక్టర్, కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన కడప నగర అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తోపాటు కేఎంసీ కమిషనర్ రాకేష్ చంద్రం, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, ఈఈ విజయ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా.. జిల్లా కలెక్టర్, కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. కడప నగరాభివృద్ధిలో భాగంగా పారిశుద్ధ్యం, స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి కడపను ఆరోగ్యకరమైన సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలను చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రధానంగా నగర పాలక సంస్థ పరిధిలోని కమలాపురం నియోజకవర్గ రూరల్ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజలకు ఎలాంటి కొరత లేకుండా చూడాలన్నారు. నగరానికి తలమానికంగా.. పలు ప్రధాన రహదారులకు విస్తరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే అన్ని ప్రధాన రోడ్లను విస్తరించి.. ఏ మాత్రం ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేస్తున్నామన్నారు. ఎర్రముక్కపల్లె– అంగడివీధి మార్గంలోని ఆర్ఓబీ నిర్మాణ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో ఆక్రమణల తొలగింపు చేపట్టాలని, ఒప్పందం ప్రకారం నిర్దేశించిన కాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నగరంలో ప్రస్తుతం డ్రైనేజీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని.. ఇప్పటికే.. నగరంలో పలు రకాల సుందరీకరణ అప్పులతో పాటు, పార్కులు, ఫుట్ పాత్ లు నిర్మించామని, ట్రాఫిక్ ను నియంత్రించగలిగామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు.. జనరల్ ఫండ్ ద్వారా నగరంలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో త్రాగునీటి సమస్యను శాశ్వితంగా నివారించేందుకు ప్రణాళిక ప్రకారం కార్యాచరణ చేపడుతున్నామన్నారు. భూగర్భ డ్రైనేజీ, అమృత్ పనుల వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. విలీనమైన పంచాయితీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి.. అభివృద్ధి చర్యలు చేపడుతున్నామన్నారు. కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. కేఎంసి ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో, కమిషనర్ పర్యవేక్షణలో ఇటీవలి కాలంలో కడప నగరం పురోగమనం దిశగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇప్పటికే.. నగరంలోని అన్ని ప్రధాన రహదార్లు, పలు కూడళ్ళు, పార్కులను పచ్చదనంతో, అధునాతన సౌకర్యాలతో అందంగా తీర్చి దిద్దడం జరుగుతోందన్నారు. ఇంకా నిర్వహణలో ఉన్న పలు అభివృద్ధి పనులు, కొత్తగా అభివృద్ధి కోసం తలపెట్టిన నిర్వహణ పనులు వేగవంతంగా సాగుతుండడం హర్షణీయం అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, మున్సిపల్ కార్పోరేషన్ ఇంజినీర్లు, తదితరులు, పాల్గొన్నారు.





# రబి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

## జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం బ్యూరో మే 5 నంది పత్రిక** జిల్లాలో రబి ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశించారు. మంగళవారం గణపవరం తహసీల్దార్ కార్యాలయంలో రబి ధాన్యం సేకరణపై పౌరసరఫరాల శాఖ అధికారులు మరియు గణపవరం మండలంలోని రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గణపవరం మండలంలో ఇప్పటివరకు 27 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తయిందని, ఇంకా 23 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. మిగిలిన ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు గోనె సంచుల కొరత లేకుండా తక్షణమే 2.5 లక్షల గోనె సంచులను అందుబాటులో ఉంచాలని మిల్లర్లను ఆదేశించారు. పి.ఆర్ 126 రకం ధాన్యం కొనుగోలులో కొంత వెనుకంజ వేస్తున్న మిల్లర్లు, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం "మీ భూమి మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా కొమ్మర గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1390 పట్టాదారు పాస్ పుస్తకాలను జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మరియు ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు రైతులకు అందజేశారు.

ఈ సందర్భంగా రహదారులపై రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్, రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు పండించిన పి.ఆర్ 126 ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని హామీ ఇస్తూ, భవిష్యత్తులో ఈ రకం సాగు చేయకుండా ఇతర అనుకూల రకాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ అప్పారావు, జిల్లా పౌరసరఫరాల సంస్థ

జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామరాజు, గణపవరం మండల రైస్ మిల్లర్లు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెస్ట్ బేస్ క్యాంపును అధిరోహించిన దివ్యాంగుడు ఏడివి సత్యనారాయణ ను అభినందించిన జిల్లా కలెక్టర్ చదలవాడ. నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మే 5 నంది పత్రిక** దివ్యాంగులలో ఉన్న ప్రతిభ, ధైర్యసాహసాలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమంలో భాగంగా, ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణకు ప్రభుత్వం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 21 జిల్లాల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులలో ప్రతిభావంతులను ఎంపిక చేసి, వారికి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో మొత్తం 13 జిల్లాల నుంచి విద్యార్థులు ఎంపిక కాగా, మన జిల్లాకు చెందిన పెంటపాడు గవర్నమెంట్ పోస్ట్ బేసిక్ స్కూల్‌లో పదవ తరగతి పూర్తి చేసిన డఫ్ అండ్ డంబ్ విద్యార్థి ఏడివి సత్యనారాయణ ప్రత్యేకంగా ఎంపిక కావడం గర్వకారణం. ఈ ఎంపికైన విద్యార్థులకు మొదటగా కడప జిల్లా గండికోటలో ప్రాథమిక శిక్షణ ఇవ్వగా, అనంతరం లడక్ ప్రాంతంలో ఒక వారం రోజులపాటు ఉన్నత స్థాయి శిక్షణ అందించారు. ఈ శిక్షణ అనంతరం నేపాల్ రాజధాని కాఠ్మండు నుంచి 5,364 మీటర్ల ఎత్తున ఉన్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు అధిరోహణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏప్రిల్ 15న ప్రారంభమైన ఈ యాత్ర విజయవంతంగా ఏప్రిల్ 30న ముగిసింది. ప్రతి విద్యార్థిపై సుమారు రూ.1.60 లక్షల వ్యయం చేసి, ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతోపాటు, వారు కూడా సాహస క్రీడల్లో ముందంజలో ఉండగలరనే సందేశం సమాజానికి చేరింది.



ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ పూర్తి చేసుకున్న ఏడివి సత్యనారాయణ, తన తల్లిదండ్రులతో కలిసి భీమవరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆయనకు శాలువా కప్పి సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి.శ్యాంసుందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, ఏడివి సత్యనారాయణ తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 16 విడతల్లో 235 దరఖాస్తులకు పరిష్కారం

## భూ సమస్యలకు సత్వర పరిష్కార మార్గంగా నిలుస్తున్న రెవెన్యూ క్లినిక్స్

## ప్రతి సోమవారం నిర్వహించే రెవెన్యూ క్లినిక్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మే 5నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమం జిల్లాలో మంచి ఫలితాలను అందిస్తోందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. భీమవరం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీ.జీ.ఆర్.ఎస్)తో పాటు సమాంతరంగా రెవెన్యూ క్లినిక్స్ నిర్వహించడం ద్వారా భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. 2025 డిసెంబర్ 29న ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా 2026 మే 4 వరకు మొత్తం 16 విడతల్లో క్లినిక్స్ నిర్వహించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 632 దరఖాస్తులు అందగా, వాటిలో 235 దరఖాస్తులకు పరిష్కారం చూపించామని, 114 దరఖాస్తులను తిరస్కరించామని, ఇంకా 283 దరఖాస్తులు వివిధ దశల్లో పరిష్కారానికి పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. డివిజన్ల వారీగా.. భీమవరం డివిజన్లో మొత్తం 272 దరఖాస్తులు అందగా, 98 పరిష్కారం, 45 తిరస్కరణ, 128 పెండింగ్ ఉన్నాయి. నరసాపురం డివిజన్ లో మొత్తం 240 దరఖాస్తులు అందగా, 92 పరిష్కారం, 46 తిరస్కరణ,102 పెండింగ్ లో ఉన్నాయి. తాడేపల్లిగూడెం డివిజన్ లో మొత్తం 120 దరఖాస్తులు అందగా, 45 పరిష్కారం, 22 తిరస్కరణ, 53 పెండింగ్ లో ఉన్నాయి. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి వివాదాలు తలెత్తకుండా పూర్తి స్థాయిలో పరిశీలించి, సంబంధిత రికార్డులు, భూస్వామ్య హక్కులు, స్థల పరిమితులు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు త్వరితగతిన, పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారం లభిస్తోందని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. భూ వివాదాలు, రికార్డు సవరణలు, హక్కుల నిర్ధారణ వంటి సమస్యలతో బాధపడుతున్న వారు ప్రతి సోమవారం నిర్వహించే ఈ క్లినిక్స్‌కు హాజరై తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చని తెలిపారు..

# తణుకు వన్ స్టాప్ సెంటర్‌కు సిబ్బంది నియామకం

## ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మే 5నంది పత్రిక** మహిళలు, పిల్లలకు అత్యవసర సహాయం, రక్షణ మరియు పునరావాస సేవలను ఒకే చోట అందించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తణుకు పట్టణంలో ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్‌కు సిబ్బంది నియామక ప్రక్రియను జిల్లా యంత్రాంగం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ మేరకు వన్ స్టాప్ సెంటర్‌లో మొత్తం 13 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా, అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించబడిన అనంతరం సంబంధిత కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 29న ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్హత ప్రమాణాలు మరియు ఇంటర్వ్యూ ప్రతిభ ఆధారంగా 8 పోస్టులకు అభ్యర్థులు ఎంపికయ్యారు. ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు సంబంధించిన నియామక పత్రాలను మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా అందజేశారు. ఎంపికైన పోస్టుల్లో కేస్ వర్కర్స్ 2 పోస్టులు, మల్టీపర్పస్ స్టాఫ్ 3 పోస్టులు, సెక్యూరిటీ గార్డుల 3 పోస్టులు ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, వన్ స్టాప్ సెంటర్ మహిళలు, బాలికలు మరియు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితులకు కీలకమైన సేవలు అందించే కేంద్రంగా పనిచేస్తుందని తెలిపారు. నియమితులైన సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, సేవా భావంతో పనిచేసి బాధిత మహిళలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మహిళల భద్రత, న్యాయ సహాయం, కౌన్సెలింగ్, వైద్య సహాయం వంటి సేవలను సమర్థవంతంగా అందించడంలో తమ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఇంకా భర్తీ కాని 5 పోస్టులకు సంబంధించి త్వరలో మరో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.లక్ష్మి తెలిపారు. వీటిలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ 1 పోస్టు, లీగల్ పర్సన్ 1 పోస్టు, మెడికల్ పర్సన్ 1 పోస్టు, సోషల్ కౌన్సిలర్ 1 పోస్టు, ఐటీ స్టాఫ్ 1 పోస్టు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, నోడల్ అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా చెన్నకేశవ స్వామిరథోత్సవం

## రథోత్సవంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**అవుకు మే 5నందిపత్రిక** అవుకు పట్టణంలో వెలసిన శ్రీ భూలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి వారి రథోత్సవం బుధవారం అత్యంత వైవవంగా జరిగింది కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది, నిర్వాహకులు ఆ తరువాత స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అనంతరం అత్యంత వైభవంగా జరిగే శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు.కనుల పండుగగా జరిగిన శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం కార్యక్రమంలో అశేషంగా భక్త జనం పాల్గొన్నారు.



# కొలిమిగుండ్ల లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవం

## పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**కొలిమిగుండ్ల మే 5నందిపత్రిక** బనగానపల్లి నియోజకవర్గం కొలిమిగుండ్లలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవం వైభవంగ జరిగింది మంత్రి బీసి జనార్దనరెడ్డి ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా కొలిమిగుండ్లలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అర్చకులు, ఆలయ నిర్వాహకులుఅనంతరం స్వామి - అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అత్యంత వైభవంగా సాగిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవంలో భక్తులతో కలిసి పాలుపంచుకున్న మంత్రి కోలాహలంగా సాగిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవంలో భక్తులు, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు



# రైతులకు శుభవార్త కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి రూ.3 లక్షలకు పెంపు




**వెలుగోడు, మే 5 (నంది పత్రిక):**వెలుగోడు మండలం మోతుకూరు బోయరేవుల గ్రామాలలో, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ సోమన్న ఆధ్వర్యంలో వ్యవసాయ రుణ మేళాలు శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు బ్యాంకు పథకాలపై అవగాహన కల్పిస్తూ, కెనరా బ్యాంక్ ద్వారా రైతులకు ఉపయోగపడే విధంగా కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) రుణ పరిమితిని రూ.3,00,000కు పెంచినట్లు తెలిపారు. గతంలో ఈ పరిమితి రూ.2,50,000గా ఉండగా, ఇప్పుడు పెంపు చేయడం రైతులకు ఊరటనిచ్చే విషయం అని పేర్కొన్నారు.కిసాన్ క్రెడిట్ ఖాతాలను ఒక సంవత్సరం లోపు తిరిగి పొందే రైతులు పెరిగిన రుణ పరిమితికి అర్హులు.సకాలంలో రుణాలు పొందే రైతులకు 4% తక్కువ వడ్డీ రేటుతో రుణ సదుపాయం అందుబాటులో ఉంటుంది. అదనంగా గృహ రుణాలు, విద్యా రుణాలు, వ్యాపార రుణాలు వ్యవసాయ రుణాలు రైతులకు సదుపాయాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కె.ఎం.డి హుస్సేన్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 10వ తరగతి ఫలితాలలో మేటిగా నిలిచిన వసతి గృహాలు, గురుకులాల విద్యార్ధులు ..





**మొదటి విజయాన్ని లక్ష్యం చేరుకునే వరకు కొనసాగించాలి**

**కష్టపడిన వారికి కష్టం విలువ తెలుస్తుంది .. గొప్ప గొప్ప వారంతా చాలా కష్టపడి ఉన్నతంగా ఎదిగిన వారే..**

**జిల్లాలో 10వ తరగతి ఫలితాల్లో మెరుగైన ప్రతిభ కనబర్చిన వసతి గృహాలు, గురుకులాల విద్యార్థులకు ఘన సన్మానం**

**వసతి గృహాలు, గురుకులాల్లో చదువుకునే వారందరికీ మీరు స్ఫూర్తిగా నిలవాలి...**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

**భీమవరం బ్యూరో చీఫ్ మే 5 నంది పత్రిక** జిల్లాలో 202526 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఎస్సీ, బీసీ వసతి గృహాలు మరియు గురుకులాల విద్యార్థులను అభినందిస్తూ, వారికి ప్రోత్సాహం కల్పించే ఉద్దేశంతో "ప్రతిభా పురస్కారం" కార్యక్రమాన్ని భీమవరం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే లక్ష్యం నిర్దేశించుకోవడం మరియు కష్టపడే తత్వం అత్యవసరమని తెలిపారు. మొదటి విజయంతో ఆగిపోకుండా, లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతరం శ్రమించాల్సిన అవసరాన్ని ఆమె విద్యార్థులకు వివరించారు. కష్టపడి సాధించిన విజయమే నిజమైన సంతృప్తిని ఇస్తుందని, గొప్ప వ్యక్తులందరూ కఠిన శ్రమ ద్వారానే ఉన్నత స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడిన కలెక్టర్, వారి భవిష్యత్ లక్ష్యాలు, ఆసక్తులు, కుటుంబ నేపథ్యం వంటి అంశాలను తెలుసుకున్నారు. విద్యార్థులు ఎక్కువగా సాఫ్ట్‌వేర్ రంగం వైపు మొగ్గ చూపుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇంజనీరింగ్ అంటే కేవలం సాఫ్ట్‌వేర్ మాత్రమే కాదని, సివిల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ వంటి ఇతర విభాగాల్లో కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ఎలా ఉంటుందో తెలుసుకోవాలని, దానికి అనుగుణంగా కోర్సులు ఎంపిక చేసుకోవాలని సూచించారు. అలాగే, "హౌ తింగ్స్ వర్క్ " అనే పుస్తకాన్ని అన్ని వసతి గృహాల్లో అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్రమశిక్షణ, గురువుల పట్ల గౌరవం, తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత వంటి విలువలు జీవితంలో విజయానికి పునాది అని ఆమె పేర్కొన్నారు. పేదరికాన్ని గౌరవిస్తూ ముందుకు సాగిన వారే నిజమైన విజయవంతులు అవుతారని చెప్పారు.

మార్కుల వివరాలు (600కు):

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో చదివిన:

పి.అభిషేక్ (ఎల్బీచెర్ల) 576
పి.మనోజ్ (ఆరుగొలను) 574
ఆర్.గోషిత (ఆచంట) 572
సిహెచ్ జస్వంత్ (ఎల్బీచెర్ల) 569
టి.ఇందురోహిత్ (ఎల్బీచెర్ల) 567

సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాలలో చదివిన:

డి.అనూష (కొణితవాడ) 511
డి.అక్షిత (నరసాపురం) 504

**మహాత్మా జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో చదివిన:**

బి.మౌనిక (నరసాపురం బాలికలు) 580
సిహెచ్ అభిలాష్ (పెనుగొండ బాలురు) 580
పి.ఎస్. సత్యనారాయణ (తాడేపల్లిగూడెం బాలురు) 580
ఏ.సిరి (నరసాపురం బాలికలు) 577
కె.నాగస్వేత (నరసాపురం బాలికలు) 576

బీసీ సంక్షేమ వసతి గృహాల్లో చదివిన:

గండి కళ్యాణ శ్రీ సాయి వెంకట అభిరామ్ (వీరవాసరం) 542
పొన్నమండ జస్వంత్ కుమార్ (నరసాపురం) 526
పొన్నమండ నాగ వైష్ణవి (కాళీపట్నం) 514
నిడదవోలు సత్య శ్రీ (పెనుగొండ) 504

జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఈ విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించి, మెమెంటోలు మరియు పుస్తకాలు అందజేశారు. అనంతరం 16 మంది విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి, వారికి మరిన్ని ప్రేరణాత్మక సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్ వి అరుణ్ కుమారి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏవి సూరిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, నరసాపురం ఎం జె పి ఏ పి బి సి వెల్ఫేర్ వసతి గృహం ప్రిన్సిపాల్ కే మౌనిక,

తాడేపల్లిగూడెం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ బి.రాజా రావు, ఆచంట ప్రిన్సిపల్ ఎన్.సుభాషిని, గృహాల సంక్షేమ అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు. .






# జొన్నల కొనుగోలులో పక్షపాత వైఖరి





## లారీని అడ్డుకున్న రైతాంగం

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 5** : జొన్నల కొనుగోలు విషయంలో కొందరు వ్యక్తులు పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని నిరసిస్తూ రైతాంగమంతా జొన్నల లారీని అడ్డుకొని నిలిపివేసిన సంఘటన బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పరమటూరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. సోమవారం నాడు గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. డీసీఎంఎస్ సొసైటీ ద్వారా సివిల్ సప్లై శాఖకు చెందిన అధికారులు క్వింటాకు ప్రభుత్వ రేటు ప్రకారం 3699 రూపాయల ధరను నిర్ణయించారు. హమాలీ చార్జీల క్రింద 24 రూపాయలు అదనంగా ప్రభుత్వం రైతులకు చెల్లిస్తుంది., రైతుల నుండి కొనుగోలు చేసిన సొమ్ము డైరెక్టుగా రైతుల అకౌంట్లోనే జమవుతాయి. దీనికోసం రైతులు ముందే రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ సిబ్బంది దగ్గర ఆన్లైన్లో నమోదు చేసుకున్న తర్వాత షెడ్యూల్ ప్రకారం తేదీలు నిర్వహించడం జరుగుతుంది. ఆ నిబంధనల మేరకే షెడ్యూలు ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. మంగళవారం మధ్యాహ్నం రెండు లారీల మేరకు జొన్నలను ఎత్తడం జరిగింది. మధ్యాహ్నం నుండి గ్రామానికి చెందిన ఒక నాయకుడు షెడ్యూల్ను పక్కనపెట్టి తనకు అనుకూలంగా ఉన్న రైతులతో లారీలో లోడింగ్ చేయించారు. ఈ విషయంపై అక్కడే ఉన్న అధికారి ఒకరు షెడ్యూల్లో లేని రైతుల జొన్నలను లారీలో లోడ్ చేస్తున్నారని మొత్తుకున్నప్పటికీ వినకుండా లారీలో బస్తాల ను ఎక్కించారు. దీనితో ఈ విషయంలో ఏమీ చేయలేక కొనుగోలు చేస్తున్న అధికారి అక్కడి నుండి నిష్క్రమించారు. సోమవారం మూడు లారీలలో 2110 బస్తాలను గోదాముకు తరలించామని మంగళవారం రెండు లారీలలో 1500 బస్తాలు తరలించినట్లు ఇన్చార్జి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఆన్ లోడింగ్ చేసిన లారీకి సంబంధించి ట్రాక్ సీట్ జనరేట్ చేయలేదని కొనుగోలు కేంద్రం ఇంచార్జి మౌలాలి పరమటూరు రైతులకు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం రైతుల నుండి జొన్నలను కొనుగోలు చేయడం లేదని రైతులు ఆగ్రహించి జొన్నలలోడుతో ఉన్న లారీని నిలిపివేశారు. ఆ సమయంలో అటువైపు వెళు తున్న బండి ఆత్మకూరు తాసిల్దార్ పద్మావతిమ్మకు తమ సమస్యలను గురించి చెప్పుకున్నారు. ఈ విషయంపై స్పందించిన తాసిల్దార్ పద్మావతమ్మ మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తో చరవాణి ద్వారా మాట్లాడారు. పరమటూరు గ్రామంలో షెడ్యూల్ ప్రకారము జొన్నలు కొనుగోలు చేయడం లేదని స్పందించి రైతు సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ సూచించారు. బండి ఆత్మకూరు మండలంలో 2528 ఎకరాలలో జొన్న పంటలు సాగు చేయగా 7230 క్వింటాలు జొన్నలు కొనుగోలు కేంద్రాల ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం ఇదివరకే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. షెడ్యూల్ ప్రకారం రైతుల కు సంబంధించిన జొన్నలను కొనుగోలు చేయకుండా అధికార పెత్తనంతో కొనుగోలు చేయడమేమిటి అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

## హైదరాబాద్ క్రికెట్ సంఘంలో అంబటి రాయుడికి కీలక పదవి

టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు తన కెరీర్‌లో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) క్రికెట్ ఆపరేషన్స్ విభాగాధిపతిగా నియమితుడయ్యాడు. ఈ విషయాన్ని రాయుడు స్వయంగా మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించాడు. ఈ నియామకం పట్ల రాయుడు సంతోషం వ్యక్తం చేశాడు. సుప్రీంకోర్టు మానిటరింగ్ కమిటీ సభ్యుడు జస్టిస్ పి. నవీన్ రావు, హెచ్‌సీఏ కార్యదర్శి ఎం. జీవన్ రెడ్డి, అపెక్స్ కౌన్సిల్ ఈ నియామకం జరిపినట్టు అంబటి రాయుడు తెలిపాడు. "హెచ్‌సీఏ క్రికెట్ ఆపరేషన్స్ హెడ్‌గా నన్ను నియమించడం చాలా సంతోషంగా ఉంది. కొన్ని విషయాలను ప్రక్షాళన చేయడానికి ఇది ఒక గొప్ప అవకాశం" అని పేర్కొన్నాడు. అయితే, అంతకంటే ముఖ్యంగా హైదరాబాద్ లోనూ, తెలంగాణ రాష్ట్రంలోనూ ఉన్న అపారమైన క్రికెట్ ప్రతిభను వెలికితీయడంపైనే తాను ఎక్కువ దృష్టి సారిస్తానని రాయుడు స్పష్టం చేశాడు. ఇక్కడి యువ క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహించేలా వారిని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని వివరించాడు.

# మాతృ మరణాలను శిశు మరణాలను తగ్గిద్దాం డాక్టర్ జి.రాజేష్ కుమార్



**బద్వేల్, మే 5 (నంది పత్రిక)** బద్వేల్ మండలం తొట్టిగారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆశ సమావేశము జి. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జరగడం అయినది ఈ కార్యక్రమంలో డాక్టర్ జి రాజేష్ కుమార్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు కమ్యూనిటీ లెవల్లో గర్భిణీ స్త్రీలు బాలింతల సంరక్షణ మరియు చిన్న పిల్లల సంరక్షణ,కౌమార బాలికల రక్షణ మరియు జాతీయ కార్యక్రమాల పైన చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొనడమైనది. అదేవిధంగా ప్రతి శుక్రవారం కీటక జనని వ్యాధుల పైన, సంక్రమణ అసంక్రమణ వ్యాధులైనటువంటి సర్వే పక్కాగా గ్రామంలో జరిపి క్యాన్సరు అను మహామరి తొందరగా గుర్తించి సరైన సమయం లో సరైన వైద్యము అందించవలసినదిగ అదే విధంగా స్త్రీలలో వచ్చే గర్భాశ క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ నోటి క్యాన్సర్ మొదలగు క్యాన్సర్ ను సర్వేలో గుర్తించి పై హాస్పిటల్ లకు రెఫర్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని ఆరోగ్య కార్యకర్తలను తెలియజేయడమైనది. డాక్టర్ శశివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సరైన సమయంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొనడమైనది. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూ కౌమార బాలికలకు పోషికారం శారీరిక మార్పులను గురించి బాల్య వివాహాల గురించి లింగ నిర్ధారణ మొదలగు కార్యక్రమంలో పైన ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించి సమాజంలో ఆడ మగ అనే తేడా లేకుండా ఇద్దరు సమానులని ప్రజల్లో తీసుకొని పోవలసిన ఆవశ్యకత ఎం ఉందని పేర్కొనడమైనది . డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శంభు ప్రసాద్ మాట్లాడుతూ లెప్రసీ కేసులను తొందరగా గుర్తించి వైద్యం అందించవలసినదిగా పేర్కొనడమైనది హెల్త్ అసిస్టెంట్ వి.జనార్దన్ రావు కీటక జన్మిత వ్యాధులు వ్యాప్తిని గురించి మరియు ఫ్రైడే ఫ్రైడే గురించి ప్రజల్లో తీసుకొని పోవలసినదిగా పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె చంద్రావతి ఏఎన్ఎమ్స్ ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది

# కామ్రేడ్ అరుణోదయ రామారావుకు ఘన నివాళి.



**నందికొట్కూరు మే 5( నంది పత్రిక )** గోదావరిలోయ ప్రతిఘటన పోరాట విప్లవ సంస్కృతిక యోధుడు కామ్రేడ్ అరుణోదయ రామారావు ఏడవ వర్ధంతి వేడుకలు నందికొట్కూరు పట్టణంలోనే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం నందు జిల్లా కార్యదర్శి వై నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ అరుణోదయ రామారావు చిత్రపటానికి జిల్లా కార్యదర్శి వై నరసింహులు, ఓపిడిఆర్ జిల్లా నాయకులు ఖాజాముద్దీన్ లతో కలిసి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించి తండ్రి పెట్టిన పేరు సత్యం విద్యార్థి దశలోనే శాస్త్రీయ సంగీత, పౌరాణిక పద్యాలలో మంచి పట్టు గలవాడని కొన్ని ఆడారు. గ్రామంలో రెడ్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో రామారావు ముఖ్యపాత్ర వహించారని తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో దోపిడి దౌర్జన్యాలను పరిశీలించి, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, కామ్రేడ్ నీలం రామచంద్రయ్య ప్రభావము వల్ల ఆయన కమ్యూనిస్టు రాజకీయాల వైపు ఆకర్షితులు కావడం జరిగింది అన్నారు. అరుణోదయ రామారావు తన కళాని, గలాని మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించారని, అలాంటి పోరాట స్ఫూర్తిని నేడు కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బి ఆనందరావు, ఆర్ శివ, రాంభూపాల్ రెడ్డి, పి ఓ డబ్ల్యు నాయకురాలు ఎస్ చూరిబి, బి ఐఎఫ్ టు యు నాయకులు కే గోవిందు, ఆర్ శేఖర్, కే అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలు సిద్ధం చేయండి..!!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి**



**కడపబ్యూరో చీఫ్ , మే 5 నంది పత్రిక** : జిల్లాలో అన్ని శాఖలకు సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో జేసీ డా. నిధి మీనా, అన్ని శాఖల జిల్లా అధికారులతో ఆయాస్ శాఖల్లో పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రత్యేక అమలు కార్యక్రమాలతో పాటు.. ప్రధానంగా పారదర్శకంగా పిజిఆర్ఎస్ అమలు, జలధార పనుల పురోగతి, వ్యవసాయం, ఉద్యాన, పరిశ్రమల స్థాపన, ఆరోగ్యం-పోషణ, స్కిల్ డెవెలప్మెంట్, సంక్షేమం, ఉపాధి కల్పన, ఎన్ఆర్ఈజిస్ పౌరసరఫరాలు, గ్యాస్ సరఫరాలో డెలివరీ రవాణా వ్యవస్థలో ప్రయాణీకులకు సంతృప్తికరమైన సేవలు అందించడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 7, 8వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో 7వ జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించనున్న నేపథ్యంలో.. మన జిల్లాలో అన్ని రంగాల్లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిపై ప్రగతి నివేదికలను సిద్ధం చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే.. వేసవి సీజన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన, జిల్లా యంత్రాంగం చేపట్టాల్సిన చర్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్యం, పారిశుధ్యం, సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన సదుపాయాలు, మాధకద్రవ్యాల నిరోధం, గ్రామవార్డు సచివాలయాల్లో సేవల మెరుగు.. తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెఎంసి కమిషనర్ రాకేష్ చంద్రం, సీపీవో హజరతయ్య, జెడ్పి సీఈవో సుబ్రమణ్యం, సంబందిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగు కు ఆర్టీసీ బస్సు ఏర్పాటు..




**చాగలమర్రి మే5,నంది పత్రిక** ప్రయాణికుల విజ్ఞప్తుల మేరకు చాగలమర్రి నుండి జమ్మలమడుగు కు ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చాగలమర్రి నుంచి జమ్మలమడుగు కు వెళ్లాలంటే ప్రొద్దుటూరు తిరిగి వెళ్లాల్సి ఉంది. దీంతో ప్రయాణికులు ఎంతో అసౌకర్యానికి గురయ్యారు. పలుమార్లు ఆర్టీసీ డిఎం కు, విన్నవించడంతో స్పందించిన డిఎం ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయించారు. ఎన్నో అవస్థలు పడే పరిస్థితి నుండి బయటపడ్డామని ప్రస్తుతం ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు ద్వారా ఉపశమనం పొందామన్నారు.

# 7న ఉరుసు మహోత్సవం..



**చాగలమర్రి మే 5 నంది పత్రిక** మండల కేంద్రమైన చాగలమరిలో వెలసిన శ్రీ మాబు సుభాని, బందే షావలి, షాబు షావలి ఉరుసు మహోత్సవం ఈనెల 7 వ తేదీ,8 వ తేదీ న జరుగుతుందని దర్గా కమిటీ సభ్యులు సయ్యద్ మహబూబ్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7న గంధం ఎనిమిదిన మధ్యాహ్నం రాత్రి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. గంధం మహోత్సవంలో పకీర్ల మేళాలతో, బాజా భజంత్రీలతో పురవీధులలో ఊరేగింపుగా వచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. శుక్రవారం రాత్రి కర్ణాటక చెందిన ఖతర్నాజా, ఆఫ్రిన్ సుల్తానా, గంగోత్రి ల చే గొప్ప ఖవాలి పోటీ ఉంటుందన్నారు. దర్గా కమిటీ గాడి మాబు హుస్సేన్, గాడి షరీఫ్, గౌస్ పాక్, సద్దాం హుస్సేన్, అహ్మద్ భాషా, కాజా జాఫర్ గైబు వలి తదితరులు కురుసు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

# ఎస్ డి ఏ చర్చ్ లో వి.బి. ఎస్..




**చాగలమర్రి మే 5 నంది పత్రిక** సెవెంత్ డే అడ్వెంటిస్ట్ ( ఎస్ డి ఎ ) ప్రార్థనా మందిరంలో ప్రారంభించిన విరామ బైబిల్ పాఠశాల చిన్నారులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. విరామ బైబిల్ పాఠశాలలో బైబిల్ లోని చరిత్రకారులు, యుద్ధ వీరులు, రాజులు, పలువురు భక్తుల గురించి కథల రూపంలో, బొమ్మల రూపంలో విరామ బైబిల్ పాఠశాల టీచర్స్ మౌనిక, మనీ, తదితరులు చిన్నారులకు వివరించారు. మెటీరియల్ నందు రంగురంగుల పెన్సిల్లతో రంగులు వేయించారు. పాటలు, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం నుండి ప్రారంభించబడిన విబిఎస్ ముగించబడిందన్నారు.

## ప్రపంచంలోనే అరుదైన గొంతు శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ వైద్యులు




**కాకినాడ:బ్యూరో చీఫ్ మే 3 నంది పత్రిక** మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడలోని ఈఎన్‌టీ విభాగం వైద్యులు మరో అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి వైద్య రంగంలో తమ ప్రతిభను చాటుకున్నారు. కాకినాడ జిల్లాకు చెందిన ఎం దుర్గ అనే మహిళ గొంతుకు సంబంధించిన క్లిష్ట సమస్యతో బాధపడుతుండగా కాకినాడ మెడికవర్ హాస్పిటల్స్, వైద్యురాలు డా నికిత రెడ్డి గారు అత్యాధునిక పద్ధతులతో చికిత్స అందించి ఆరోగ్యవంతునిగా మార్చారు.ఈ సందర్భంగా ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ నిఖిత రెడ్డి గారు మాట్లాడుతూ, "మహిళ గొంతులో ఏర్పడిన అరుదైన కణితి కారణంగా శ్వాస తీసుకోవడంలో మరియు ఆహారం మింగడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పూర్తి పరిశీలన అనంతరం, శస్త్రచికిత్సే ఉత్తమ మార్గమని నిర్ణయించి, మా నిపుణుల బృందంతో కలిసి విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించాం. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉంది," అని తెలిపారు.ఇటువంటి సమస్యలను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని, గొంతు సంబంధిత ఇబ్బందులు, శ్వాసలో ఇబ్బంది, దీర్ఘకాలిక గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ సెంటర్ హెడ్ శ్రీ ఎన్. అంజిబాబు గారు మాట్లాడుతూ, "మా ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం ఉండటం వల్ల క్లిష్టమైన శస్త్రచికిత్సలను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నాం. రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించడం మా ప్రధాన లక్ష్యం," అని తెలిపారు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సతో మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ మరోసారి తన విశ్వసనీయతను నిరూపించుకుంది.

## శ్రీ గణాధిపతి చౌడేశ్వరి జ్యోతి, అంకాలమ్మ, శ్రీ గంగభవాని తిరుణాల సందర్బంగా ఎద్దుల బండలాగూ పోటీలు



**దొర్నిపాడు మే 5 నంది పత్రిక** మండల కేంద్రమైన దొర్నిపాడులో 5,6,7,తేదీలలో నిర్వహిస్తున్న శ్రీ గణాధిపతి చౌడేశ్వరి జ్యోతి, అంకాలమ్మ మరియు శ్రీ గంగభవాని తిరుణాల మహోత్సవం లో భాగంగా నిర్వహించే ఎద్దుల బండలాగూ పోటీలను ఆళ్లగడ్డ టిడిపి యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు బండలాగూ పోటీలలో గెలుపొందిన మొదటి, రెండవ, మూడవ బహుమతులకు గాను శ్రీ భూమా శోభా నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ నాయుడు, టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆధ్వర్యంలో రూ 3,20,000వేల రూపాయలు బహుమతులు ఇవ్వడం జరిగింది అనంతరం టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ తిరుణాల మహోత్సవన్నీ ఘనంగా జరుపుకోవాలని గ్రామ ప్రజలకు నియోజకవర్గం ప్రజలకు శ్రీ చౌడేశ్వరిఅంకాలమ్మ, శ్రీ గంగభవాని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు అయన కోరారు అనంతరం గ్రామ పెద్దలు భూమి జగత్ విఖ్యాత్ రెడ్డి పూలమాల శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు ప్రజలు ఎస్ ఐ శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అందరి సహకారంతో గంగ జాతరను ఘనంగా నిర్వహిద్దాం.

### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



**తిరుపతి బ్యూరో చీఫ్ మే 5నంది పత్రిక** అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, పాలకమండలి సమన్వయంతో పనిచేసి తాతయ్యగుంట గంగజాతరను ఘనంగా నిర్వహిద్దామని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులకు సూచించారు. గంగజాతర ఏర్పాట్లపై మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో ఇంచార్జి కమిషనర్, ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. గంగమ్మ తల్లి విశ్వరూప దర్శనం చివరి రోజు వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గంగ జాతర లో ఎవరికీ కేటాయించిన విధులను వారు చక్కగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. ముఖ్యంగా ఆలయ పరిసరాలతో పాటు, నగరంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. భక్తులకు ఇబ్బంది లేకుండా పలు ప్రాంతాల్లో త్రాగునీరు సౌకర్యం, మజ్జిగ పంపిణీ చేయాలని తెలిపారు. అలాగే పోలీస్ అధికారులతో కలసి సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో బాణాసంచా నిషేదించామని, అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తుల క్యూ లైన్ల నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని తెలిపారు. వాహనాలు ఎక్కడపడితే అక్కడ ఉంచకుండా పార్కింగ్ స్థలాల్లో ఉంచేలా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచంచారు. పొంగళ్ళు పెట్టేందుకు మార్కెట్ లో అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎండ వేడిమి నుండి భక్తులకు ఉపశమనం కలిగేలా పందిళ్ళు ఏర్పాటు చేశామని, ఆ ప్రాంతాల్లో ట్యాంకర్ ద్వారా నీరు చల్లే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జంతు బలులు ఇచ్చే స్థలంలో ఎప్పటికప్పుడు నీటితో శుభ్రం చేయాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో వచ్చిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి సామర్థ్యాన్ని పరిశీలించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. నగరంలోని ఏడు గంగమ్మల ఆలయాల వద్ద పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా అందరూ సమన్వయం చేసుకుని జాతరను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, తుడా ఎస్.ఈ.రవీంద్ర, డి ఎస్పీలు భక్తవత్సలం, ఆలయ ఈ.వో.జయకుమార్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, టిటిడి, ఆర్టిసి, వైద్య ఆరోగ్య శాఖ, ఇతర విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాల ద్వారా

## విద్యార్థులను సృజనాత్మకంగా తీర్చిదిద్దడానికి విద్యావంతులు ముందుకు రావాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం:బ్యూరో చీఫ్ మే 5నంది పత్రిక** జిల్లాలోని గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాల ద్వారా విద్యార్థులను సృజనాత్మకంగా, సామర్థ్యవంతులుగా తీర్చిదిద్దడానికి అనుభవజ్ఞులు, విద్యావంతులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో "మీ సేవలను అందించండి" (రెండర్ యువర్ సర్వీస్ ) పేరిట రూపొందించిన స్కానర్ గల గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మరియు ఇతర అధికారులు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, వేసవి శిక్షణ తరగతుల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు వివిధ సృజనాత్మక, సామాజిక, సాంకేతిక అంశాలపై మార్గదర్శనం చేయడానికి ఆసక్తి ఉన్నవారు స్వచ్ఛందంగా సేవలు అందించాలని సూచించారు. తమకు తెలిసిన జ్ఞానాన్ని ఇతరులకు పంచడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురాగలమని, ఇది విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యక్తులు గోడ పత్రికపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరాలు ఏప్రిల్ 28న ప్రారంభమై జూన్ 6వ తేదీ వరకు కొనసాగుతాయని, జిల్లాలోని 31 గ్రంథాలయాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయాల వైపు ఆకర్షించేలా ప్రోత్సహించాలని, గ్రంథాలయ వినియోగం ద్వారా పిల్లలలో చదువు పట్ల ఆసక్తి, వ్యక్తిత్వ వికాసం పెరుగుతాయని అన్నారు. వేసవి శిక్షణా శిబిరాలు విద్యార్థుల మనోవికాసానికి, సృజనాత్మకతకు, సామాజిక అవగాహనకు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇదే వేదికపై "అక్షర" పేరిట రూపొందించిన మరో స్కానర్ గల గోడ పత్రికను కూడా ఆవిష్కరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆలోచనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం గత ఒకటిన్నర సంవత్సరంగా విజయవంతంగా కొనసాగుతోంది. పోటీ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు తమ వద్ద ఉన్న పుస్తకాలను దానం చేయడానికి, అలాగే అవసరమైన పేద విద్యార్థులకు నోటుపుస్తకాలు అందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతోంది. డిజిటల్ స్కానర్ ద్వారా పుస్తకాల విరాళాలు అందజేయడానికి సులభమైన విధానం కల్పించబడిందని, దీనివల్ల మరింత మంది దాతలు ముందుకు రావడానికి అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# అత్తిలి మండలంలో రీసర్వే 100 శాతం పూర్తయి జిల్లాలో మొదటి స్థానం నిలవడం గర్వకారణం





### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం (అత్తిలి)బ్యూరో చీఫ్ : మే 5,నంది పత్రిక** గృహ గణన నమోదులో ఎన్యూమరేటర్లు అత్యంత ఖచ్చితత్వంతో పని చేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అత్తిలి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, రీ-సర్వే పురోగతి పై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్తిలి మండలంలో రీ-సర్వే పనులు విజయవంతంగా పూర్తి కావడం అభినందనీయమని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో రీ-సర్వే 100 శాతం పూర్తై, జిల్లాలో అత్తిలి మండలం మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు.అత్తిలి గ్రామంలో రీ-సర్వే పూర్తయిన నేపథ్యంలో రైతులకు పంపిణీ చేస్తున్న డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలలో ఏవైనా తప్పులు ఉంటే వాటిని జాగ్రత్తగా పరిశీలించి వెంటనే తెలియజేయాలని రైతులను కోరారు. రీ-సర్వే ప్రక్రియపై జాయింట్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అత్తిలి మరియు గుమ్మంపాడు గ్రామాలలో గృహ గణన నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించిన జాయింట్ కలెక్టర్, ఎన్యూమరేటర్లతో మాట్లాడి మార్గదర్శకాలు అందించారు. గృహ గణన యాప్‌లో స్వయంగా కొన్ని ఇళ్ల వివరాలను నమోదు చేసి, ప్రక్రియలో ఖచ్చితత్వం ఎంత ముఖ్యమో వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు, నివాస పరిస్థితులు, ప్రాథమిక సౌకర్యాలు తదితర అంశాలను పూర్తిగా, సరైన విధంగా నమోదు చేయాలని సూచించారు. డేటా సేకరణలో ఎటువంటి పొరపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా

గుమ్మంపాడు గ్రామంలో సుమారు 100 సంవత్సరాల క్రితం చెరువు పోరంబోకు భూమిలో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న వారి పరిస్థితులను పరిశీలించి, సంబంధిత వివరాలను తెలుసుకున్నారు. ఈ అంశంపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా మండలంలోని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు గోనె సంచులు సరఫరా చేయాలని రైస్ మిల్లర్లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, తహసీల్దార్ దశిక వంశీ, రెవెన్యూ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు..

## సుప్రీంకోర్టులో పెరగనున్న జడ్జీల సంఖ్య.. కేబినెట్ గ్రీన్ సిగ్నల్

సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేసుల భారాన్ని తగ్గించి, సత్వర న్యాయం అందించే లక్ష్యంతో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) మినహా మిగతా జడ్జీల సంఖ్యను 33 నుంచి 37కు పెంచనుంది. ఈ మేరకు "సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ బిల్లు, 2026"కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం ఆమోదం తెలిపింది. న్యాయమూర్తుల సంఖ్య పెంపు ద్వారా సుప్రీంకోర్టు పనితీరు మెరుగుపడుతుందని, పెండింగ్ కేసుల విచారణ వేగవంతమవుతుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. దీనివల్ల కక్షిదారులకు సకాలంలో న్యాయం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. పెంచిన జడ్జీల జీతభత్యాలు, సిబ్బంది ఖర్చులు, ఇతర మౌలిక సదుపాయాల వ్యయాన్ని భారత సంఘటిత నిధి నుంచి భరించనున్నారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(1) ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను నిర్ణయించే అధికారం ఉంది. ఈ నేపథ్యంలో 1956 నాటి చట్టాన్ని సవరించడం ద్వారా ప్రభుత్వం ఈ మార్పులు చేస్తోంది.



గతంలో కూడా పలుమార్లు జడ్జీల సంఖ్యను పెంచారు. చివరిసారిగా 2019లో జడ్జీల సంఖ్యను 30 నుంచి 33కి పెంచారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనుంది.

# ప్రాణాలకు తెగించి రౌడీ షీటర్ ను అడ్డుకున్న ఆటో డ్రైవర్

**ఆటోతో ఢీకొట్టి నిలువరించిన తీరు.. సీసీటీవీలో వెలుగుచూసిన సాహసం సన్మానించిన నగర సీపీ సజ్జనర్.. నగదు పురస్కారం, ప్రశంసా పత్రం అందజేత..!**


**హైదరాబాద్ బ్యూరో చీఫ్ మే 5 నంది పత్రిక** నేరం జరుగుతుంటే చూస్తూ ఉండిపోవడం కాదు.. ఆ నేరగాడిని పట్టుకోవడమే అసలైన పౌర ధర్మమని నిరూపించారు ఒక సామాన్య ఆటో డ్రైవర్. ఒక మహిళా బాధితురాలి మెడలోని బంగారు గొలుసును రౌడీ షీటర్ లాక్కెళ్లేందుకు ప్రయత్నిస్తే.. ప్రాణాలకు తెగించి, తన ఆటోనే ఆయుధంగా మలచుకొని సాహసోపేతంగా మహమ్మద్ జాహెర్ రౌడీ షీటర్ ను అడ్డుకున్నారు. క్రూరత్వంతో దాడి చేస్తోన్న బెదరకుండా ప్రతిఘటించారు. ఈ అసామాన్య ధైర్యాన్ని ప్రదర్శించిన ఆటో డ్రైవర్ జాహెర్‌ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్ మంగళవారం బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీలోని తన ఛాంబర్ లో ప్రత్యేకంగా సన్మానించారు. ఆయనకు ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు.

మార్చి 4వ తేదీ తెల్లవారుజామున బేగం బజార్ జిన్సీ చౌరాహా ప్రాంతంలో శ్రీమతి మంజు ఓమ్లతా తన కోడలితో కలిసి మార్నింగ్ వాక్‌కు వెళ్లారు. హిందీ మర్వాడీ విద్యాలయ స్కూల్ వద్దకు చేరుకోగానే, డబీర్‌పురకు చెందిన రౌడీ షీటర్ మహ్మద్ సోహేల్ ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లేందుకు ప్రయత్నించాడు. ఆ క్రమంలో నిందితుడి స్కూటీ అదుపుతప్పి కిందపడిపోయింది. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో, అదే సమయంలో అటుగా వెళ్తున్న ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ ఈ దృశ్యాన్ని సైడ్ వ్యూ మిర్రర్ ద్వారా గమనించారు.సంఘటన స్థలాన్ని దాటి సుమారు 100 మీటర్ల దూరం ముందుకు వెళ్లినప్పటికీ, జాహెర్ వెంటనే స్పందించి తన ఆటోను వేగంగా వెనక్కి తిప్పారు. పారిపోవడానికి ప్రయత్నిస్తున్న రౌడీ షీటర్ బైక్‌ను తన ఆటోతో ఢీకొట్టి అతడిని కిందపడేశారు. ఆ సమయంలో నిందితుడు క్రూరత్వంతో దాడి చేసినా భయపడకుండా ప్రతిఘటించి అడ్డుకున్నారు. ఆ సమయంలో పారిపోతుండగా వెంటనే గస్తీ తిరుగుతున్న పోలీసులు రౌడీ షీటర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ పని ముగించుకున్న జాహెర్, ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఆటో డ్రైవర్ సాహసం గురించి గోషామహల్ పోలీసులకు బాధితురాలు తెలియజేశారు. కాగా, ఈ వీరోచిత దృశ్యాలన్నీ అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. రౌడీ షీటర్ ను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించి, నిస్వార్థంగా వెళ్లిపోయిన ఆ అజ్ఞాత వీరుడి కోసం గోషామహల్ పోలీసులు గాలింపు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీలో ఆటో నంబర్‌ను సేకరించి, సాంకేతిక పరిజ్ఞానంతో జాహెర్‌ను గుర్తించారు. ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ చూపిన సాహసం సమాజానికి ఆదర్శమన్నారు. "చూస్తుండగానే నేరాలు జరుగుతున్నా పట్టించుకోని ఈ రోజుల్లో, ప్రాణాలకు తెగించి రౌడీ షీటర్ ను అడ్డుకున్న జాహెర్ సమాజానికి నిజమైన రోల్ మోడల్. ఆయనలో ఒక అద్భుతమైన ప్రజా పోలీస్ ఉన్నారు. ఎలాంటి ప్రతిఫలం కూడా ఆశించలేదు. ఇలాంటి బాధ్యతాయుతమైన పౌరులు ఉన్నప్పుడే నేరస్తులకు భయం పుడుతుంది" అని ప్రశంసించారు. నేరం జరుగుతున్నప్పుడు భయపడకుండా, మహమ్మద్ జాహెర్ వలె ధైర్యంతో స్పందించి వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని నగరవాసులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.కాగా, డబీర్ పూరకు చెందిన రౌడీ షీటర్ పై గోషా మహల్ పీఎస్ లో కేసు నమోదు చేసి.. అరెస్ట్ చేశారు. అతడిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 16 కేసులున్నాయి. ఈ సన్మాన కార్యక్రమంలో గోల్కొండ జోన్ డీసీపీ జి. చంద్ర మోహన్, గోషామహల్ ఎస్‌హెచ్‌వో శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాలో జిఎస్టి వసుళ్లకు సంబంధించి ప్రభుత్వ శాఖల ద్వారా నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు వివరాలు వాణిజ్య శాఖ అధికారులకు అందించాలి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

**ఏలూరుబ్యూరో చీఫ్ , మే, 5 నంది పత్రిక** జిల్లాలో జీఎస్టీ వసూళ్లకు గాను వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, తదితరుల వివరాలు వెంటనే వాణిజ్య శాఖ అధికారులకు అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల కాంట్రాక్టర్ల నుండి జిఎస్టి వసూళ్లపై వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు తో కలిసి జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో మంగళవారం కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, తదితరుల నుండి జిఎస్టి వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా జిల్లాలో 226 కోట్ల రూపాయల విలువైన రహదారి, భవనాల నిర్మాణం, తదితర పనులు చేపట్టారని, అదేవిధంగా రహదారులు, భవనాలు శాఖ, ఇరిగేషన్, గృహనిర్మాణం తదితర శాఖల ద్వారా కోట్లాది రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు, ఇతర ఇరిగేషన్ పనులు చేపట్టే సదరు కాంట్రాక్టర్లకు కోట్లాది రూపాయలు అందిస్తున్నామని, సదరు చెల్లింపులకు సంబంధించి జిఎస్టి పన్నుల వసూలు చేసేందుకు సంబంధిత పనుల నిధుల చెల్లింపుల వివరాలను వాణిజ్యపన్నుల శాఖల అధికారులకు వెంటనే సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిలాల్లో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మత్తు పనులు, వసతిగృహాలకు వివిధ సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు, అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్ల నుండి టీడీఎస్ వసూలు చేసి సంబంధించి వివరాలను వాణిజ్య పన్నుల శాఖాధికారులకు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అధికారులు కాంట్రాక్టర్లు చేపట్టిన పనులకు సంబంధించి కేటాయించిన నిధులు, చెల్లించిన బిల్లుల మొత్తాలను పరిశీలించి నిబంధనల మేరకు జీఎస్టీ వసూలు చేయాలనీ వాణిజ్యపన్నుల శాఖల అధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ, వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ.ఎస్., ఆర్ అండ్ బి, , ఎస్ఈ లు, ఎంపిడిఓ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# గ్రామ సమాఖ్య సహాయ కులు వి వోఏ ల పనితీరు చరవాణిలతో సులభం

**జిల్లా వ్యాప్తంగా 486 వి వోఏ లకు 5+ సాంసంగ్ చరవాణీలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీషాదేవి రూ;89,90,514/- ల వ్యయంతో ఖరీదైన చర వాణిలు పంపిణీ రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్,ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**

**విశాఖపట్నంబ్యూరో చీఫ్ మే 5నంది పత్రిక** ఆధునిక చరవాణీల వినియోగంతో గ్రామ సమాఖ్య సహాయకులు వి వోఏ ల పని తీరు సులభతరం మరియు వేగవంతమవుతుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ , ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రంప చోడవరం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయ సమావేశపు హాలులో మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - సెర్ప్ పథక సంచాలకులు డాక్టర్ దాసరి రత్నాకరరావు సౌజన్యంలో గ్రామ సమాఖ్య సహాయకులు వి వోఏ లకు చరవాణీలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, చింతూరు ఇటడై ఐ టీ డి ఏ పి ఓ శుభం నొఖ్వాల్ లతో కలిసి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమెకు వెలుగుశాఖ సిబ్బంది సాదర స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు, వెలుగు స్వయం సహాయక సంఘాల స్థాపన చేసిన ఘనత టీడీపీ పార్టీ దన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలాంభన ,ఆర్థిక సాధికారిత , చైతన్యం కల్పించాలని వారిని అభివృద్ధి పథంలో నిలపినట్లు పేర్కొన్నారు. దానిలో భాగంగా ప్రస్తుతం స్వయం సహాయక సంఘాలు ప్రస్తుతం చాలా ఎక్కువ స్థాయిలో పని చేస్తు న్నట్లు కోట్లాది రూపాయలు నిధులతో కార్యకలాపాలు చేసే స్థాయికి ఈ సంఘాలు ఉన్నాయన్నారు. ఆయా సంఘాల ఆర్థిక, సమావేశ, తదితర కార్యకలాపాలపై గ్రామ సమాఖ్య సహాయకులువి వోఏ లు చేసే విధులు బాధ్యతగా వేగవంతంగా పారదర్శకంగా నిర్వహించేం దుకు చరవాణి లు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 12 మండల సమాఖ్యలో 486 గ్రామ సమాఖ్య లు ఉన్నాయన్నారు. అలాగే 9063 స్వయం సహాయక సంఘాలు ఉన్నట్లు పేర్కొన్నారు. వాటిల్లో 89485 మంది సభ్యులు ఉన్నట్లు పేర్కొన్నారు. వారి యొక్క పొదుపు ఖాతాలు, రుణాల ఖాతాలు, మాసాంతరపు సమావేశాలు తదితర కార్య కలాపాలు అన్నీ అంతర్జాలంలో చరవాణిల ద్వారా నిర్వహించాల్సిన లావాదేవీలపై అవగాహన కల్పించారు. ఇవి గ్రామ సమాఖ్య సహాయకులు ఇక మీదట క్రమం తప్పకుండా పారదర్శకంగా చేసేందుకు వీలుగా ప్రభుత్వం ఈ చరవాణిలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. వీటిని వివోఏ లు సక్రమంగా వినియోగిస్తూ ఆయా కార్యకలాపాలు అన్నీ సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటి వరకూ ఆయా కార్యకలాపాలు అన్నీ గ్రామ సమాఖ్య సహాయకులు స్వంత చరవాణీలతో చేసే వారని పేర్కొన్నారు. వారి కష్టాలు గుర్తించిన కూటమి ప్రభుత్వం నేరుగా ప్రభుత్వం వారే ఆయా చరవాణిలు అందించి వారికి అండగా ఉంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే శిరీషాదేవి, కలెక్టర్ దినేష్ కుమార్, చింతూరు ఐటిడిఎపిఓ శుభం నొఖ్వాల్, ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత ల చేతులు మీదుగా చరవాణీలు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, చింతూరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ పథక నిర్వహణ అధికారి శుభం నొఖ్వాల్, ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత, డి ఆర్ డి ఏ పీడీ దాసరి రత్నాకరరావు, డీపీఎం డి .దుర్గా ప్రసాద్, ఏపీఎం లు జి.శ్రీరాములు పలు మండల ఏపీఎం లు సీసీ లు వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.



## యార్డులో సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి...

**పుంత రోడ్ల నిర్మాణానికి పూనుకోవాలి... కొత్తపేట మార్కెట్ కమిటీ సమావేశంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**




**కొత్తపేట బ్యూరో చీఫ్ మే 5 నంది పత్రిక** రావులపాలెం అరటి మార్కెట్ యార్డు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం ఆయన రావులపాలెం అరటి మార్కెట్ యార్డు ను సందర్శించారు. ముందుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం యార్డులో సమస్యలను పరిశీలించారు. రైతు బజార్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. తదుపరి కొత్తపేట మార్కెట్ కమిటీ సమావేశంలో జిల్లా అధికారి ఏ డి ఏ విశాలాక్షి, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు, వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు మరియు పాలకమండలి సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీ కార్యవర్గం రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. పుంత రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు రావులపాలెం మార్కెట్ యార్డ్ అత్యంత కీలకమైన యార్డ్ అన్నారు. అరటి మార్కెట్ అంటేనే ఏ రోజు వ్యాపారం ఆరోజు జరిగిపోవాలన్నారు. రైతులు, సైకిల్ వెండర్లు, ఎగుమతి దారులు,ఎక్కడెక్కడ నుంచో వ్యాపారస్తులు వస్తారన్నారు. రోజుకి 40,50 లారీలు లోడై అనేక ప్రాంతాలకు ఎగుమతి అవుతాయన్నారు. 35 ఏళ్ల క్రితం అంతా దళారుల రాజ్యమే ఉండేదన్నారు. ధర దళారులు చెప్పిన రేటుకే కొనాలి, వాళ్ళ అమ్మమన్న రేటుకే అమ్మాలి, రైతులను కొట్టిన సందర్భాలు సైతం ఉన్నాయన్నారు. రైతుల మేలు కోసం అటువంటి సందర్భంలో యార్డు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం యార్డులో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, శానిటేషన్ బాగుండడం లేదన్న మాటలు వినబడుతున్నాయన్నారు. సమస్యలన్నింటినీ పరిష్కరించి మార్కెట్ యార్డును అభివృద్ధి పరచాలన్నారు. రైతు బజారు నిర్మించి, బాగా అభివృద్ధి చేయాలన్నారు. కూరగాయలు పంటకు మన ప్రాంతంలో ఎప్పుడూ డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, కూరగాయలు ఎక్కువగా పండించడం వల్ల రైతులకు ఆదాయం వస్తుందన్నారు. రైతులకు సైతం డిమాండ్ ఉన్న కూరగాయల పంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు.





# గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.. కొక్కెరపాడు-2లో రూ. 36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నాలుగు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశం..**



**పెదపాడు (కొక్కెరపాడు), బ్యూరో చీఫ్ మే 5 నంది పత్రిక** పేదలకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి ముంగిటే నాణ్యమైన ప్రభుత్వ వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం పెదపాడు మండలం కొక్కెరపాడు-2 గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 36 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ మరియు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ విలేజ్ హెల్త్ క్లినిక్ అందుబాటులోకి రావడం ద్వారా చిన్నపాటి అనారోగ్య సమస్యలకు గ్రామంలోనే చికిత్స పొందే అవకాశం కలుగుతుందని, తద్వారా ప్రజలకు సమయం మరియు ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, రాబోయే నాలుగు నెలల కాలంలోనే ఈ హెల్త్ క్లినిక్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను మరియు కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే పరమావధిగా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తూ కూడా ప్రజలకు అండగా నిలుస్తూ సుపరిపాలనలో అడుగులు వేస్తున్నామని, ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గారపాటి రామసీత, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొప్పన సుధా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రాంప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా అనిల్, జిల్లా కమిటీ సభ్యురాలు, గుడిపూడి రేవతి, మండల తహసిల్దార్ కృష్ణ జ్యోతి, ఎంపీడీవో అమీలుజామ, వట్లూరు సొసైటీ చైర్మన్ కొమ్మన లక్ష్మణ్ మోహన్ (బుడ్డియ్య ), చంటి బాబు, మండల పార్టీ అధ్యక్షులు మరడాని రవి, సెక్రటరీ వేగుంట సురేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ ముళ్ళపూడి సాంబశివరావు, సహా పలువురు కూటమి నాయకులు మండల పార్టీల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, సొసైటీల చైర్మన్లు , వైద్య ఆరోగ్య శాఖ సహా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారూ..



# కలలకు రెక్కలు పులకించిన పసి హృదయాలు..







## పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభను కనబరచిన చిన్నారులకు క్రీడలతో ఊహించని ఆనందోత్సవం.. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి అంబేద్కర్ ఏ ఎమ్ బి మాల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మమేకం..

**హైదరాబాద్,బ్యూరో చీఫ్ మే 5నంది పత్రిక :** పుస్తకాల పేజీల మధ్య సాధించిన విజయాలు మాత్రమే కాకుండా, ఆటల మైదానంలో కూడా ఆనందం పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిన్నారులకు అపూర్వమైన అవకాశం కల్పించింది.

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు తమ కలలకు రెక్కలు పులకించుకుంటూ, హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏ ఎమ్ బి మాల్‌లో జరిగిన ఆటల కార్యక్రమంలో రెట్టింపు ఆనందం పొందారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని చిన్నారులతో మమేకమయ్యారు. విద్యార్థులతో కలిసి వివిధ ఆటలు ఆడుతూ, వారి ఉత్సాహానికి తోడుగా నిలిచారు. మాల్‌లోని విశాలమైన ప్రాంగణంలో బంతులతో, గేమ్‌లతో, ఫన్ యాక్టివిటీలతో చిన్నారుల హృదయాలు పులకించిపోయాయి. స్నేహితులతో కలిసి నవ్వులు చిందించడం వీరి ముఖాల్లో స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "మీరు సాధించిన విజయం మీ కుటుంబాలకు మాత్రమే కాకుండా మొత్తం సమాజానికి గర్వకారణం. అయితే విద్యతో పాటు ఆరోగ్యవంతమైన శరీరం, సంతోషమైన మనసు కూడా అవసరం. ఆటలు, క్రీడలు మీ జీవితంలో అనివార్య భాగమవ్వాలి" అని చిన్నారులను ప్రోత్సహించారు. ఆటలా అనంతరం విద్యార్థిని విద్యార్థులకు చిరు బహుమానాలు అందించారు.



# ఫలించిన బెంగాల్ నిరీక్షణ

'నేను రాజీనామా చేయను. నాపై గెలిచింది బీజేపీ కాదు, ఎన్నికల కమిషన్' అని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. బెంగాలీ అస్తిత్వం పేరిట మమత, ఆమె అనుయాయులు ఉధృతంగా నిర్వహించిన ప్రచారం, గ్రామాలపై తృణమూల్‌కు ఉన్న పట్టు మూలంగా టీఎంసీ కొద్దిపాటి మెజారిటీతోనైనా గెలుస్తుందని అనేకమంది ఊహించారు. సగానికిపైగా నియోజకవర్గాల్లో ముస్లిం ఆధిపత్యం ఉన్నందువల్ల ఆమె విజయానికి అవరోధాలు లేవని పలువురు విశ్వసించారు. అయితే వీటన్నింటినీ అధిగమించి పశ్చిమ బెంగాల్‌ను భారతీయ జనతా పార్టీ గెలుచుకున్న తీరు స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత కీలకమైన ఘట్టంగా అభివర్ణించడానికి సందేహించనక్కర్లేదు. 'బెంగాల్‌లో ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశంతో భారతదేశంలో బానిసత్వం ప్రారంభమైంది. ఇప్పుడా బానిసత్వం పోయి, జాతీయవాదం వెల్లువెత్తింద'ని బీజేపీ నాయకుడు ఒకరు అన్నారు. నిజానికి బెంగాల్ సామాజిక, చారిత్రక నేపథ్యం, ఆ రాష్ట్రంలో ఉన్న సున్నితమైన మత, సాంస్కృతిక వాతావరణం దృష్ట్యా భారతీయ జనతా పార్టీ ఆ రాష్ట్రంలో ప్రవేశించేందుకు ఇంత కష్టపడనక్కర్లేదు. బెంగాల్ మత రాజకీయాలకు ఎప్పుడూ అతీతం కాదు. 1905లో హిందూ జనాభా ఎక్కువగా ఉన్న బెంగాల్ పశ్చిమ ప్రాంతాలను, ముస్లింలు అధికంగా ఉన్న బెంగాల్ తూర్పు ప్రాంతాలు, అస్సాంను వేరు చేస్తూ బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ కర్జన్ తీసుకున్న నిర్ణయం స్వదేశీ ఉద్యమానికి దారితీసింది. ప్లాసీ యుద్ధంలో బెంగాల్ చివరి నవాబును బ్రిటిష్ వారు ఓడించక ముందు నుంచే హిందూ ముస్లింల మధ్య సామాజిక ఘర్షణలు జరిగాయి. స్వాతంత్ర్యోద్యమంలో బెంగాల్ జాతీయవాదం కీలక ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. బెంగాల్ చైతన్యశీలతపై కీలక ప్రభావం చూపిన రామకృష్ణ పరమహంస, వివేకానందుడు, బంకించంద్ర ఛటర్జీ బెంగాల్‌లో పెల్లుబికిన నూతన జాతీయవాదానికి కారకులయ్యారు. బెంగాల్ యువతే ఎప్పుడో ఒకప్పుడు భారత్‌కు ఆధ్యాత్మిక మహోన్నతిని సాధిస్తుందని వివేకానందుడు విశ్వసించారు. బంకించంద్ర ఛటర్జీ బెంగాల్‌లోని శాక్తేయవాదాన్ని, వైష్ణవ ధర్మాన్ని సమ్మిళితం చేసి, దేశభక్తి భావాలను పురిగొల్పేందుకు ఉపయోగించుకున్నారు. ముస్లిం పాలకులకు వ్యతిరేకంగా సాధువులు తిరుగుబాటు చేసిన వైనాన్ని ఆయన తన నవల 'ఆనంద్ మఠ్'లో అభివర్ణించారు. స్వదేశీ స్ఫూర్తి బెంగాల్‌లోనే ప్రారంభమై దేశమంతటా విస్తరించిందని, అందుకు కర్జన్ చేపట్టిన విభజనే కారణమని గాంధీజీ దక్షిణాఫ్రికా నుంచి వచ్చిన తర్వాత ఒక వ్యాసంలో రాశారు. గాంధీజీ నాయకత్వానికి, కాంగ్రెస్ పనితీరుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసింది తొలుత బెంగాలీ జాతీయవాదులే. అరబిందోఘోష్, చిత్తరంజన్‌దాస్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వీరిలో ప్రముఖులు. స్థూలంగా చెప్పాలంటే జాతీయవాదం, హిందూయిజం, ముస్లిం వ్యతిరేకత బెంగాల్ రాజకీయాల్లో అంతర్లీనంగా సాగాయి. 1946లో దేశ విభజన వాతావరణం నెలకొన్న సమయంలో హుసేన్ షహీద్ సుహ్రావర్దీ హయాంలో జరిగిన హింసాకాండ, నౌఖాలీ అల్లర్లు చరిత్ర పుటల్లో కల్లోల ఘటనలుగా మిగిలిపోయాయి. కలకత్తాలో హిందువుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించిన హిందూ మహాసభ నాయకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశంలో తొలి హిందూవాద పార్టీ జనసంఘ్‌ను స్థాపించారు. ఆయన కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇంత సానుకూల వాతావరణం ఉన్నప్పటికీ.. ఆవిర్భవించిన నాలుగున్నర దశాబ్దాలకు గానీ, మోదీ అధికారంలోకి వచ్చిన పన్నెండు సంవత్సరాలకు గానీ పశ్చిమ బెంగాల్‌లో జయపతాకను బీజేపీ ఎగురవేయలేకపోయింది. భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవం ప్రారంభమయింది బెంగాల్‌లో. దేశంలో సంఘ సంస్కరణలకు శ్రీకారం చుట్టింది కూడా బెంగాలే. దేశమంతటా విస్తరించిన మావోయిజం బెంగాల్‌లోనే ప్రభవించింది. బెంగాల్‌లోనే వామపక్ష శక్తులు మూడు దశాబ్దాలు రాజ్యమేలి ఇప్పుడు ఉనికికోసం పోరాడుతున్నాయి. బెంగాల్‌లోనే దీదీ పాలన దశాబ్దంన్నర పాటూ సాగింది. గడచిన శతాబ్దంలో బెంగాల్ ఉదారవాద, స్వేచ్ఛావాద లౌకిక శక్తులకు, పలు భావాల సంఘర్షణకు, చైతన్యానికి ప్రతీకగా మారింది. రవీంద్రుడు మొదలు ఎందరో కళాకారులు, రచయితలు, గొప్ప సినీ దర్శకులు, నటులు, గాయకులు వంగభూమిలో ఉద్భవించారు. మరి ఇలాంటి బెంగాల్‌లో ఇప్పుడు భారతీయ జనతా పార్టీ ప్రభంజనం వీయడానికి కారణాలు ఏమిటి? సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అంగీకరించినట్లు.. వామపక్ష కార్యకర్తలే బీజేపీకి ఓటు వేసే వాతావరణం గత లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బెంగాల్‌లో ప్రవేశించింది. బెంగాల్ తన మూలాలను వెతుక్కుందా? తన అస్తిత్వాన్ని జాతీయవాదంలో భాగం చేసిందా? ఏమైనా, దేశ చరిత్రలో సంభవించిన అనేక మహోన్నత సంఘటనలకు కేంద్రంగా ఉన్న బెంగాల్‌లో జరిగిన ఈ రాజకీయ పెను మార్పునకు అంతర్లీన కారణాలు ఉండితీరతాయి. చరిత్రలో చోదకశక్తులు లేకపోతే ఏ భావనలూ భౌతిక శక్తిగా మారి పెల్లుబికే అవకాశాలుండవు. ఇప్పుడు బెంగాల్‌లో అదే జరిగిందని, అక్కడ జనం తమకోసం చేస్తున్న నిరీక్షణ ముగిసిందని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి. బీజేపీ నేతలు చరిత్ర చేసిన పాత గాయాలను రేపి, ప్రజల్లో హిందూత్వ భావనలను రేకెత్తించడంలో సిద్ధహస్తులు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విస్తృత కార్యకలాపాలు సరైన సమయంలో ఆజ్యం పోసేందుకు ప్రాతిపదిక కల్పిస్తాయి. ఏమైనా, నిద్రాణమైన బెంగాల్ ఆత్మ మళ్లీ మేల్కొంది. ఈ ఆవాహన ఏ పరిణామాలకు దారితీయనున్నదో ఇప్పుడే చెప్పడం కష్టం. బెంగాల్‌లో చొరబాటుదారుల వల్ల హిందువుల అస్తిత్వానికి నష్టమని, ముస్లింలకు మమతా బెనర్జీ ఇస్తున్న ప్రాధాన్యం జాతీయ భద్రతకు ప్రమాదకరమని ఎంతోకాలంగా ప్రచారం చేస్తున్న బీజేపీ, దాని మద్దతుదారులు ఈసారి విజయవంతమయ్యారు. పెద్ద ఎత్తున బలగాల్ని దించి, భయం వర్సెస్ భద్రత అన్న వాతావరణం ఏర్పరిచారు. ఎన్నికల కమిషన్ సహా అన్ని వ్యవస్థలూ వారికి అనుకూలంగా ఉన్నాయన్న ధీమా ఏర్పరిచారు. గత లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 40శాతం ఓట్లు సాధించిన బీజేపీ ఈసారి అదనంగా మరో 5శాతం ఓట్లు సాధించేందుకు తీవ్ర యత్నాలు చేసి సఫలమయింది. ఈ ఎన్నికలను ఒక యుద్ధంలా భావించి పోరాడింది. ముస్లిం ఓటు బ్యాంకు తమ రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశాలు లేవని బీజేపీ మరోసారి రుజువు చేసింది. బెంగాల్‌లో బీజేపీ గెలుపు తర్వాత జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలు తమ భవిష్యత్ గురించి పునరాలోచన చేయడం సహజం. ఈ ఓటములను ఎదుర్కొని లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం అయ్యేందుకు మరోసారి అన్ని శక్తులను ఏకం చేసే అవకాశం కాంగ్రెస్‌కు లేకపోలేదు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌ను పూచిక పుల్లలా తీసిపారేసిన మమతా బెనర్జీ, స్టాలిన్ ఇప్పుడు కాంగ్రెస్‌తో కలిసి పనిచేయక తప్పని పరిస్థితి నెలకొన్నది. బెంగాల్‌లో మమతా బెనర్జీ, తమిళనాడులో స్టాలిన్ ఓడిపోయినంత మాత్రాన వారి స్థానంలో బీజేపీని ఢీకొనగలిగిన శక్తి కాంగ్రెస్‌కు లేదు. మూడు దశాబ్దాల క్రితం సినీనటుడు రజనీకాంత్‌ను పీవీ నరసింహారావు ఢిల్లీకి పిలిపించి, మాట్లాడి కూడా ఆయనను రాజకీయాల్లోకి ప్రవేశించేలా చేయలేకపోయారు. అదే జరిగి ఉంటే ఇప్పుడు పరిణామాలు భిన్నంగా ఉండేవి. ఇప్పుడు కూడా సినీనటుడు విజయ్‌కు స్నేహహస్తం చాచేందుకు కాంగ్రెస్ తటపటాయించి వెనుకడుగు వేసింది. అందుకు కర్ణాటక నేత డీకే శివకుమార్ కారణమంటున్నారు. తమిళనాడులో టీవీకే విజయం నేటి తరం జెన్ జీ యువత వల్ల వచ్చిందని, ఇదే యువత 2029లో మోదీకి వ్యతిరేకంగా ఓటు వేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెస్తుందని రాహుల్‌గాంధీ సన్నిహితుడొకరు వ్యాఖ్యానించారు. ఈ ఆలోచన 'ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి ఎగిరినట్లు' అన్న సామెతను గుర్తు చేస్తోంది. రాజకీయ శూన్యం ఉన్న చోటల్లా బీజేపీలా విస్తరించగల సామర్థ్యం లేకపోవడం మాత్రమే కాదు, బీజేపీని ముఖాముఖి ఓడించగల సామర్థ్యాన్ని కూడా కాంగ్రెస్ సంపాదించుకోలేకపోతోంది. అస్సాంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడమే ఇందుకు నిదర్శనం. కేరళలో పదేళ్ల ఎల్డీఎఫ్ ప్రభుత్వాన్ని ఓడించి యూడీఎఫ్ అధికారంలోకి రావడం సహజంగానే జరిగి ఉండవచ్చు కానీ, ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే తాము విస్తరించడం సహజమని బీజేపీ నేతలు భావిస్తున్న విషయాన్ని విస్మరించరాదు.

బీజేపీలో ఉండే యుద్ధ స్ఫూర్తి, ఎంతో ముందుగా వ్యూహాలు రూపొందించే శక్తి, పోలింగ్ బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయగలిగిన సామర్థ్యం కాంగ్రెస్‌లో కొరవడిన విషయం స్పష్టమవుతోంది. అయిదు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతుండగానే మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ పేరిట దేశం దృష్టి మళ్లించి పెద్ద ఎత్తున మహిళలను తమవైపు తిప్పుకునేందుకు యత్నాలు చేసింది. ఇదే సమయంలో పంజాబ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆప్ ఎంపీలను లోబరుచుకుంది. తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన తేదీని ఖరారు చేశారు. రాష్ట్రంలో చాప కింద నీరులాగా గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి కమిటీల నియామకం, సదస్సుల నిర్వహణ ఎప్పుడో ప్రారంభమైంది. పలు చోట్ల హిందూ ధార్మిక సమ్మేళనాలు జరుగుతుంటే అవెందుకో తెలియని స్థానిక కాంగ్రెస్ నేతలు అందులో పాల్గొనడం విస్మయాన్ని కలిగిస్తోంది. రాజకీయాలు పార్ట్ టైమ్ వ్యాపకాలు కావు. బీజేపీ పైన, మోదీ పైన ఎన్ని విమర్శలైనా గుప్పించవచ్చు కానీ అవి జనాన్ని ప్రభావితం చేయగలుగుతున్నాయా అన్నదే అసలు ప్రశ్న. బీజేపీని ఎదుర్కోగల బలమైన పార్టీ యంత్రాంగాన్ని, అహర్నిశలూ పనిచేయగలిగిన కేడర్‌ను, ప్రజల్లోకి ప్రవేశించగల సైద్ధాంతిక భావనలను సృష్టించుకోకపోతే పార్లమెంట్‌లోనో, సభల్లోనో చేసే విన్యాసాలు ప్రహసనాలుగానే మిగిలిపోతాయి.





# 'విద్యుత్ విప్లవంతో' రాష్ట్రం బలోపేతం

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ డిమాండ్‌ను తట్టుకోవడానికి, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి చంద్రబాబు 'ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యం'(పీపీపీ)తో పెట్టుబడులను ఆహ్వానించారు. థర్మల్‌హైడల్ కొత్త ప్లాంట్ల ఏర్పాటుతో పాటు, ఉన్న ప్లాంట్ల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా పవర్ సర్‌ప్లస్ దిశగా అడుగులు పడ్డాయి. సౌర, పవన, విద్యుత్ పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాముఖ్యాన్ని గుర్తించి వాటికి పునాదులు వేశారు. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్, రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టుల ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్‌ఎఫ్)ను గణనీయంగా పెంచేలా చేశారు. కాకినాడ వద్ద 'స్పెక్ట్రమ్', 'జీవీకే' వంటి ప్రాజెక్టులు ఆయన హయాంలోనే పట్టాలెక్కాయి. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ పవర్ హౌస్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల ద్వారా పీక్ డిమాండ్ సమయంలో తక్కువ ఖర్చుతో విద్యుత్ అందించే ప్రయత్నం చేశారు. విద్యుత్ సరఫరాలో జరిగే లైన్‌లాస్‌లను తగ్గించడానికి అధునాతన సాంకేతికతను ఉపయోగించారు. వంద శాతం మీటరింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి, విద్యుత్ చౌర్యాన్ని అరికట్టారు. దూరదృష్టితో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి లక్షలాది ట్రాన్స్‌ఫార్మర్లు, వేలాది సబ్‌స్టేషన్ల నిర్మాణం చేశారు. విద్యుత్ లైన్లను బలోపేతం చేశారు. గృహ అవసరాలకు, వ్యవసాయానికి, పరిశ్రమలకు సరిపడినంత విద్యుత్‌ను అందజేయడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి. ఆయన సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ, పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా నిలబెట్టాయి. నిరంతర విద్యుత్ సరఫరా వల్ల పరిశ్రమలు రాష్ట్రానికి రావడం ప్రారంభించాయి. ఈ సంస్కరణలు కేవలం ఒక్క విద్యుత్ శాఖలో మార్పులు మాత్రమే కాదు, అవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉపయోగపడ్డాయి. క్రిసిల్‌ఇక్రాల గుర్తింపు ద్వారా ఏపీ ట్రాన్స్‌కోను దేశంలోనే అత్యుత్తమ ఎలక్ట్రిసిటీ బోర్డుగా నిలిపారు చంద్రబాబు. ఉమ్మడి రాష్ట్రంలో సబ్‌స్టేషన్ల సంఖ్యను 1,539 నుంచి 2,390కు పెంచి నాణ్యమైన విద్యుత్‌ను అందించారు. అలాగే 19 లక్షల విద్యుత్ కనెక్షన్లను క్రమబద్ధీకరించి 66.90 లక్షల కొత్త కనెక్షన్‌లతో మొత్తం 1.51 కోట్ల వినియోగదారులతో దేశంలోనే అగ్రగామిగా నిలిపారు. వ్యవసాయ రంగానికి 37.04 శాతం విద్యుత్‌ను అందించారు. సౌర, పవన, విద్యుత్ ఉత్పత్తి రంగంలో కేంద్రంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకొని, అతి తక్కువ సమయంలో 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటును అధిగమించి 24 గంటలూ నిరంతర విద్యుత్ అందించిన తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు. నవ్యాంధ్రలో ఐదేళ్ళు పేద, మధ్య తరగతి వారిపై భారం పడకూడదని విద్యుత్ చార్జీలు పెంచకుండా పేదల పక్షపాతిగా నిలిచారు.దేశంలో అయిదేళ్లలో 201419 మధ్య 14,655 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను నెలకొల్పారు. ఈ కాలంలో ఏడువేల మెగావాట్ల సామర్థ్యంతో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను స్థాపించి 13 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. జగన్ తన బినామీ కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకు పీపీఏ ఒప్పందాలు రద్దు చేసి యూనిట్ విద్యుత్ ధర గరిష్ఠంగా రూ.15లకు కొనుగోలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత గత ఏడాది యూనిట్ విద్యుత్ ధర రూ.5.20లకు కొనుగోలు చేయగా, ఇప్పుడు రూ.4.90లకు కొనుగోలు చేస్తోంది. 2029 నాటికి యూనిట్ విద్యుత్ రూ.1.19లకే కొనుగోలు చేసేలా లక్ష్యం పెట్టుకుంది. సౌర, పవన విద్యుత్ రంగంలో రూ.36 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో 160 మె.వా వాయుశక్తి ఆధారిత హైబ్రిడ్ విద్యుత్ ఉత్పత్తికి కృషి చేశారు. దేశంలో అత్యధికంగా నవ్యాంధ్రలో 201419 మధ్య 36లక్షల మోటార్లకు కొత్త కనెక్షన్లు ఇచ్చేలా చేశారు. కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తి మాత్రమే కాకుండా, పర్యావరణ హితమైన విద్యుత్ వైపు మొగ్గు చూపడం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం. ఏపీని సోలార్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఆసియాలోనే అతి పెద్దదైన కర్నూలు అల్ట్రా మెగా సోలార్ పార్క్‌లో వెయ్యి మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను స్థాపించారు. పవన విద్యుత్ ఉత్పత్తికి అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పెద్ద ఎత్తున విండ్ మిల్స్ ఏర్పాటును ప్రోత్సహించారు. పునరుత్పాదక ఇంధన విప్లవం, పారిశ్రామిక రంగానికి చౌకధరకే విద్యుత్తును అందించడమే లక్ష్యంగా, అపారమైన సూర్యరశ్మి, తీరప్రాంత గాలిని సంపదగా మార్చేందుకు గ్రీన్ ఎనర్జీ పాలసీ 2024కు శ్రీకారం చుట్టారు. కేవలం విద్యుత్ భారాన్ని తగ్గించడమే కాకుండా, లక్షలాది యువతకు ఉపాధి కల్పించేందుకు ఐదు ప్రధాన విభాగాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రీన్ ఎనర్జీసోలార్ విండ్‌గ్రీన్ హైడ్రోజన్‌గ్రీన్ అమ్మోనియాపంప్డ్ స్టోరేజీ రంగాలలో రూ.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు తీసుకొచ్చారు. చంద్రబాబు లక్ష్యం ప్రకారం, ఆంధ్రప్రదేశ్ కేవలం విద్యుత్ వినియోగదారుగానే కాకుండా, దేశానికే ఇంధనాన్ని సరఫరా చేసే పవర్ హౌస్‌గా మారబోతోంది. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థికాభివృద్ధిని సమతుల్యం చేస్తూ చేపట్టిన ఈ ప్రణాళిక రాష్ట్ర రూపురేఖలను మార్చడమే కాకుండా, గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రాన్ని ప్రపంచపటంలో నిలుపుతుంది. సోలార్, విండ్ ఎనర్జీ, భవిష్యత్తు ఇంధనంగా పిలవబడే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపడం కోసం పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల సామాన్య ప్రజలపై, పరిశ్రమలపై విద్యుత్ చార్జీల భారం తగ్గుతుంది. సంస్కరణలతో పాటు చరిత్రలో తొలిసారి ట్రూ డౌన్ అమలు చేసి, ప్రజలపై కరెంట్ బిల్లుల భారం తగ్గించారు. ప్రజలపై పడిన రూ.20,288 కోట్ల ట్రూ అప్ భారాన్ని ప్రభుత్వమే భరించి 1.30 కోట్ల గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చింది. వాణిజ్య కేటగిరీ వినియోగదారులకు యూనిట్ విద్యుత్ ధరను రూ.12.25 నుంచి రూ.9.95కు తగ్గించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆరు లక్షల ఎస్సీఎస్టీ కుటుంబాలకు రూ.1,200 కోట్లతో ఉచితంగా 2కేవీ రూఫ్‌టాప్ సోలార్లు ఏర్పాటుచేసి పేదల పక్షపాతిగా నిలిచారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందించారు. చంద్రబాబు తెచ్చిన విద్యుత్ సంస్కరణల విప్లవం వల్ల రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి పెరిగి, సరఫరా స్థిరపడింది. పరిశ్రమలకు నమ్మకమైన విద్యుత్ అందుబాటులోకి రావడంతో పెట్టుబడులు పెరిగాయి. వ్యవసాయం, సేవా రంగాలు లాభపడ్డాయి. మొత్తంగా విద్యుత్ రంగం సంక్షోభం నుంచి బయటపడటమే కాకుండా, అభివృద్ధికి పునాది వేసింది. విద్యుత్ సంక్షోభాన్ని అవకాశంగా మలచి, వ్యవస్థను పునర్నిర్మించిన నాయకుడిగా చంద్రబాబు నిలిచారు.

# వైదేశిక నీతిపై బెంగాల్ నీడలు

పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల ఫలితం దేశీయ రాజకీయాలను మలుపు తిప్పడంతో పాటు భారత విదేశాంగ విధానంలోని ఇరుగుపొరుగు కోణాన్ని కూడా గణనీయంగా ప్రభావితం చేయనున్నది. విదేశీ చొరబాటుదారుల ఏరివేత నినాదంతో భారతీయ జనతా పార్టీ ఎట్టకేలకు బెంగాల్‌లో అధికారాన్ని కైవసం చేసుకోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొని ఉన్నది. పశ్చిమ బెంగాల్, ఈశాన్య భారత రాష్ట్రాలకు బంగ్లాదేశ్‌తో భౌగోళిక సామీప్యత ఉన్నది. ఈ రాష్ట్రాలలో విదేశీ చొరబాటుదారులు గణనీయంగా ఉన్నారనేది మొదటి నుంచీ బీజేపీ ఆరోపణ. ఈ కారణంగానే మూడు 'డి'లు డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్ (గుర్తింపు, తొలగింపు, బహిష్కరించు లేదా వెనక్కి పంపించు) అనేది ఆ రాష్ట్రాలలో బీజేపీ వ్యూహాత్మక రాజకీయ కార్యక్రమంగా ఉన్నది. రాజకీయంగా ప్రతికూలురు, ప్రత్యేకించి ముస్లింలను లక్ష్యంగా చేసుకునే ఈ వ్యూహాత్మక రాజకీయం తొలుత 1980వ దశకంలో అసోంలో ఆరంభమయింది. తాజాగా బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో ఆ వ్యూహం చరిత్రాత్మకంగా సఫలమయింది. విదేశీ చొరబాటుదారులను వారి వారి దేశాలకు తిరిగి పంపించివేయడం అన్ని దేశాలకు పరిపాటి. అమెరికా, గల్ఫ్ రాజ్యాలు నిరంతరం ఈ పని చేస్తుంటాయి. ఇప్పుడు భారత సరిహద్దు రాష్ట్రాలలోని బీజేపీ ప్రభుత్వాలు సైతం ఈ పని చేస్తామంటున్నాయి. జాతీయ భద్రతతో ముడిపడి ఉన్న ఈ ప్రక్రియ విదేశాంగ విధానంలో ఒక భాగం. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లో భారత రాయబారులుగా నియమితులు అయ్యే దౌత్యవేత్తలు భారత విదేశాంగ విధానంలో తలపండిన అనుభవజ్ఞులు అయి ఉండడం కద్దు. ఈ కారణంగా ఢాకా, ఇస్లామాబాద్‌లోని భారత రాయబారులకు ఎనలేని ప్రాధాన్యముంటుంది. ఢాకాలో భారతీయ రాయబారిగా పనిచేయడం అనేది భారతీయ దౌత్యవేత్తల ప్రతిభకు పురస్కారమనే భావన ఉన్నది. ఇప్పటి వరకు బంగ్లాదేశ్‌లో పనిచేసిన భారతీయ రాయబారులు అందరూ అసాధారణ దౌత్య ధురీణులే. ఢాకాలో కొత్త రాయబారిగా కేంద్ర మాజీ మంత్రి దినేశ్ త్రివేదిని నియమించడంలో కేంద్ర ప్రభుత్వం అనూహ్యమైన, అసాధారణమైన నిర్ణయం తీసుకున్నదని చెప్పవచ్చు. త్రివేది బెంగాల్‌కు చెందిన రాజకీయ నాయకుడు. ఒకప్పుడు మమతా బెనర్జీకి ఆప్తుడు. ఇండియన్ ఫారిన్ సర్వీస్‌కు చెందిన దౌత్యవేత్తలు చేయజాలని పనులను రాయబారులుగా నియమితులయ్యే రాజకీయ నాయకులు సునాయాసంగా చేయగలుగుతారు. తనను నియమించిన పాలకపక్షానికి అనుకూలంగా రాజకీయ కోణం నుంచి ఆలోచించి తదనుగుణంగా వ్యవహరించగలుగుతారు. ఇదిగో ఇందుకే దినేశ్ త్రివేదిని ఢాకాలో రాయబారిగా నియమించారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా భారత్‌కు అనుకూలంగా వ్యవహరించేవారు. విద్యార్థుల తిరుగుబాటులో ఆమె పదవీచ్యుతురాలు అయిన అనంతరం బంగ్లాదేశ్ రాజకీయాలలో పెనుమార్పులు సంభవించాయి. ఈ హఠాత్పరిణామాల్లో ఏకాకి అయి, ఉక్కిరిబిక్కిరి అయిన భారత్, ప్రజాస్వామ్యబద్ధంగా అధికారంలోకి వచ్చిన తారిక్ రహెమాన్‌కు స్నేహ హస్తం అందించింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా బంగ్లాదేశ్‌కూ సహజ వాయువు, ఎరువుల కొరత అనివార్యమయ్యింది. ఈ సమస్యల నుంచి బయటపడేందుకు.. తమను ఆదుకోవాలని భారత్‌ను బంగ్లాదేశ్ కోరింది. భారత ప్రభుత్వం సమ్మతించింది. బంగ్లాదేశ్ నూతన విదేశీ వ్యవహారాల మంత్రి న్యూఢిల్లీకి వచ్చి పెట్రోలియం మంత్రి హర్దీప్‌సింగ్ పూరితో సమావేశమయ్యారు.

# బీరప్ప స్వామి, పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**రఘునాథ్ పల్లి మండలం మే 05**
జనగాం జిల్లా, రఘునాథ్ పల్లి మండలం కోడూరు గ్రామంలో బీరప్ప స్వామి పండుగ వేడుకల్లో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో రఘునాథ్ పల్లి స్థానిక నాయకులు, కురుమ సంఘం నాయకులు, కులస్తులు తదితరు పాల్గొన్నారు.



# అన్నిరకాల దౌర్జన్యాలు చేశారు

కౌంటింగ్ సెంటర్‌లో తనపై దాడి జరిగినట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీతో ఫోన్‌కాల్‌లో ఆమె ఈ ఆరోపణలు చేశారు. మమతా బెనర్జీ మాట్లాడిన ఫోన్ కాల్ ఆడియోను ఎంపీ కళ్యాణ్ బెనర్జీ తన ఫేస్‌బుక్ పేజీలో పోస్టు చేశారు. కౌంటింగ్ వద్ద ప్రవర్తన సరిగా లేదని, తుది రౌండ్ల సమయంలో అక్రమాలు జరిగినట్లు మమతా బెనర్జీ తన ఫోన్ కాల్‌లో పేర్కొన్నారు. భబానీపూర్‌లో తుది రౌండ్ల కౌంటింగ్ మా ప్రాంతానివని, ఆ సమయంలో కొందరు గుండాలు కౌంటింగ్ సెంటర్‌లోకి ప్రవేశించారని, నన్ను కొట్టారని, సీఆర్పీఎఫ్ సహాయంతో మా ఏజెంట్లను తోసేశారని మమతా బెనర్జీ ఆ ఫోన్‌కాల్‌లో ఆరోపించారు. కీలక సమయంలో కౌంటింగ్ హాల్‌లోకి తనను ఎంట్రీ కానివ్వ లేదన్నారు. భబానీపూర్‌లో కౌంటింగ్ ప్రక్రియ థ్రిల్లింగ్‌గా సాగింది. 20 రౌండ్ల కౌంటింగ్‌లో కొన్ని సమయాల్లో అటూ ఇటూ వెళ్లింది. ఆరంభంలో మమతా బెనర్జీ రెండు వేల ఓట్ల మెజారిటీతో ఉన్నారు. ఏడో రౌండ్ సమయానికి ఆమె 17 వేల ఓట్లు ఆధిక్యంలోకి వెళ్లారు. ఇక ఆ సమయంలో టీఎంసీ మద్దతుదారులు దాదాపు సంబరాలు చేసుకున్నారు. ఇక తర్వాత ఫలితాల్లో మార్పు మొదలైంది. 14వ రౌండ్ ముగిసే వరకు మమతా బెనర్జీ ఆధిక్యం నాలుగు వేలకు పడిపోయింది. కొన్ని రౌండ్ల తేడాలోనే నాటకీయంగా బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి ఆధిక్యంలోకి వెళ్లారు. ఆ తర్వాత ఆయన 15,105 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. దీంతో దీదీకి షాక్ ఇచ్చాడు సువేంధు. 16వ రౌండ్ వరకు తానే లీడింగ్‌లో ఉన్నట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు. కానీ తమ పార్టీకి చెందిన కౌంటింగ్ ఏజెంట్లను తొలగించిన తర్వాత మార్పు మొదలైనట్లు ఆమె ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను సరైన సీలింగ్ లేకుండానే స్ట్రాంగ్‌రూమ్ లకు తరలించారని, తుది రౌండ్ల కౌంటింగ్ సమయంలో కౌంటింగ్ హాల్‌లో టీఎంసీ ప్రతినిధులు లేరని ఆమె పేర్కొన్నారు. చిత్రహింసకు గురిచేసినట్లు మమతా బెనర్జీ ఆరోపించారు. కేంద్రం, బీజేపీ ఆదేశాల ప్రకారమే ఎన్నికల సంఘం, సీఆర్పీఎఫ్, స్థానిక ఎన్నికల అధికారులు వ్యవహరించినట్లు మమతా బెనర్జీ విమర్శించారు. ఓటర్ రోల్స్‌లోనూ అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. బలవంతంగా ఓట్లను చోరీ చేశారన్నారు. అన్ని ఆధారాలను డాక్యుమెంట్ చేశామని, వాటిని కోర్టులో సమర్పించనున్నట్లు తెలిపారు. ఇది బీజేపీ విజయం కాదు, అనైతిక గేమ్ అన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా ఎన్నికల్లో ఆ పార్టీకి కేవలం 81 సీట్లు మాత్రమే వచ్చాయని తేలింది. బీజేపీ 206 స్థానాల్లో విజయ కేతనం ఎగురవేసింది. అయితే భవానీపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సీఎం మమతా బెనర్జీ అనూహ్య రీతిలో ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలో ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజా తీర్పును చోరీ చేశారని ఆమె అన్నారు. అనైతిక రీతిలో తనను ఓడించినట్లు ఆమె చెప్పారు. అయితే

# సామాన్యులను అక్కున చేర్చుకున్న ఓటర్లు

పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో ఓ మహిళ విజయం ఆసక్తికరంగా మారింది. భాజపా తరఫున పోటీ చేసిన కలితా మాఝీ అనూహ్యంగా రాజకీయ యవనికపై దూసుకు వచ్చి ఎమ్మెల్యే అయ్యారు. ఓ సామాన్యురాలని చట్టసభకు తీసుకుని వచ్చిన ఘనత బిజెపిదే అని చెప్పకతప్పదు. ఔస్‌గ్రామ్ నియోజకవర్గంలో ఆమె గెలుపొందారు. టీఎంసీ అభ్యర్థిపై 12,535 ఓట్లతో విజయం సాధించారు. మాఝీ.. గతంలో పలు ఇళ్లల్లో పనిమనిషిగా పనిచేశారు. నెలకు రూ.2,500 సంపాదించేవారు. ఆస్తులు, అంతస్తులు లేకపోయినప్పటికీ.. తన మంచితనంతో ఆమె ఇంతటి భారీ విజయాన్ని సాధించడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గుస్కారా మున్సిపాలిటీకి చెందిన మాఝీ రాజకీయాల్లోకి రాకముందు పలు ఇళ్లల్లో సహాయకురాలిగా పని చేశారు. 2021 ఎన్నికల్లో భాజపా ఆమెకు సీటు ఇవ్వడంతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అభేదానంద థాండర్ చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ స్థానికులతో ఆమెకున్న సంబంధాలపై విశ్వాసంతో భాజపా మరోసారి తాజా ఎన్నికల్లో అవకాశం ఇవ్వడంతో ఈసారి ఆమె తన నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. సాధారణ పౌరులు సైతం ఎన్నికల్లో విజయం సాధించవచ్చని నిరూపించారు. మాఝీ విజయం బెంగాల్ రాజకీయాల్లో ఒక నిర్మాణాత్మకమైన మార్పును సూచిస్తోంది. మరోవైపు తమిళనాడులోనూ ఓ ఆటోడ్రైవర్ టీవీకే తరఫున ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యాడు. టీవీకే అధినేత విజయ్ కారు డ్రైవర్ కుమారుడు కూడా ఈ ఎన్నికల్లో భారీ విజయం సాధించాడు. ఇలా పలుచోట్ల పలు రకాలుగా వార్తలు వస్తున్నాయి.

# రవీంద్రుని జయంతి రోజు ప్రమాణస్వీకారం

పశ్చిమబెంగాల్‌లో మే 9న భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య వెల్లడించారు. నోబెల్ పురస్కార గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఆ రోజున నూతన సీఎం ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు. ఠాగూర్ ఆశీర్వాదంతో రాష్ట్రంలో ఒక కొత్త ఆరంభానికి నాంది పలకడానికి ఈ తేదీని నిర్ణయించామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన పనులు చేస్తున్నామన్నారు. కాగా బెంగాల్ ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. బెంగాల్ ఎన్నికల ఫలితాల అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఈసీ ఉన్నతాధికారులు.. ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్‌కు అందజేయ నున్నారు. బుధవారం ఈ అధికారిక పత్రాలను సీఈసీ.. గవర్నర్ ఆర్.ఎన్.రవికి ఇస్తారు. అనంతరం ఆయన రాజీనామా సమర్పించాల్సిందిగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఆహ్వానిస్తారు. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసేవరకు మమత తాత్కాలిక ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. ఇదిలావుంటే బెంగాల్‌లోని అసన్‌సోల్ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా మూసిఉన్న దుర్గాదేవి ఆలయం సోమవారం తిరిగి తెరుచుకుంది. వివిధ వర్గాల మధ్య ఉద్రిక్తతలు, పరిపాలనాపరమైన ఆంక్షల వల్ల ఈ ఆలయం చాలాకాలంగా మూసేసి ఉంది. దుర్గా పూజ, లక్ష్మీ పూజ వంటి వేడుకల కోసం మాత్రమే దీనిని తెరిచేవారు. తాను గెలిస్తే ఆలయాన్ని తెరిపిస్తానని అసన్‌సోల్ ఉత్తర్ స్థానం నుంచి పోటీ చేసిన భాజపా ఎమ్మెల్యే కృష్ణేందు ముఖర్జీ ప్రజలకు వాగ్దానం చేశారు. చెప్పినట్లుగానే సోమవారం గెలిచిన వెంటనే ఆయన ఆలయాన్ని సందర్శించి పునఃప్రారంభించారు.

# ఒకే ఒక్క ఓటుతో మాజీమంత్రి ఓటమి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ సృష్టించిన ప్రభంజనంలో పలువురు చిత్తయ్యారు. విజయ్ నేతృత్వంలోని ఆ పార్టీ 108 సీట్లు సాధించి.. అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీగా అవతరలించింది. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. అయితే విజయ్ వేవ్‌లో డీఎంకే నేతలు చెల్లాచెదురయ్యారు. ఆ రాష్ట్ర సహకార శాఖ మాజీ మంత్రి కేఆర్ పెరియకరుప్పన్ అనూహ్య రీతిలో ఓటమిపాలయ్యారు. ఆయన కేవలఅం ఒకే ఒక్క ఓటు తేడాతో ఓటమి చెందారు. తిరుప్పత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమిళగ వెట్రి కజగం పార్టీ నుంచి సీనివాస సేతుపథి పోటీ చేశారు. అయితే తాజా ఫలితాల్లో టీవీకే నేతకు 83, 375 ఓట్లు పోలయ్యాయి. ఇక రెండవ స్థానంలో పెరియకరుప్పన్‌కు 83,374 ఓట్లు పడ్డాయి. చాలా ఆసక్తికరంగా ఈ రేస్ కొనసాగింది. చివరి రౌండ్ వరకు పోటీ నువ్వానేనా అన్నట్లుగా సాగింది. చివరి రౌండ్ కన్నా ముందు రౌండ్‌లో 30 ఓట్ల ఆధిక్యంలో డీఎంకే నేత పెరియకరుప్పన్ ఉన్నారు. కానీ అనూహ్యమైన రీతిలో మాజీ మంత్రికి షాక్ తగిలింది. చివరి రౌండ్‌లో టీవీకే నేత సీనివాస సేతుపథ పుంజుకుని విజయాన్ని నమోదు చేశారు. పెరియకరుప్పన్ కన్నా ఒక్క ఓటు ఎక్కువ ఆర్జించారు. దీంతో టీవీకే నేత థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేశారు. తిరుప్పత్తూరు స్థానం నుంచి పోటీ చేసిన బీజేపీ నేత కేసీ తిరుమరన్ మూడవ స్థానంలో నిలిచారు.

# బాలికా సాధికారతే లక్ష్యాంగా స్నేహా సమ్మర్ క్యాంపు ద్వారా కౌమార బాలబాలికల సమస్యల పరిష్కారం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి మే 05**
బాలికా సాధికారతే లక్ష్యాంగా స్నేహా సమ్మర్ క్యాంపు ద్వారా కౌమార బాలబాలికల సమస్యల పరిష్కారం, పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ కౌమార బాలబాలికల సంఘాల ఏర్పాటు వంటి అంశాల పై అవగాహన కల్పించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మిని మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరైనారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్నేహా సమ్మర్ క్యాంపులో బడి మానేసిన పిల్లలను తిరిగి బడికి పంపేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలన, బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక ప్రభావాల పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య మేళా ద్వారా బాలికల ఆరోగ్య సమస్యల పై, రక్తహీనత పై అవగాహన కల్పించాలన్నారు. పిల్లల వ్యక్తిగత శుభ్రత, సామూహిక అవసరాలు ఆరోగ్యం పై అవగాహన కల్పించాలన్నారు. బాలికలకు సురక్షిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి గ్రామ భద్రతా ప్రణాళిక తయారు చేయాలని తెలిపారు. బాలికల భద్రత పై, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించాలన్నారు. బాలికలకు ఆర్థిక నిర్వహణ కల్పించడానికి బ్యాంకు ఖాతాలు, పొదుపు అలవాటు వంటి వాటి పై వారికి అవగాహన కల్పించాలన్నారు. శారీరక వ్యాయమం ప్రాముఖ్యత తెలుపుతూ క్రీడలు, యోగా, పాటలు నృత్యం ద్వారా వారిలోని ప్రతిభను గుర్తించాలన్నారు. విద్య ప్రాముఖ్యత, కెరీర్ కు అవసరమైన మార్గదర్శకాలు అందించాలన్నారు. మొబైల్ వినియోగంలో జాగ్రత్తలు, సైబర్ భద్రత, చెడు భాష వాడకూడదు వ్యక్తిగత సమాచారం రహస్యంగా ఉంచడం వంటి వాటి పై వారికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలన్నారు. సైక్లింగ్, ద్విచక్రవాహన శిక్షణ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞతా కార్యక్రమాలు, పిల్లల గ్రామ సభలు ఏర్పాటు వంటి కార్యక్రమాలను ప్రవేశ పెట్టాలన్నారు. అంగన్ వాడీ ఆశా వర్కర్లతో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. బాల్య వివాహాల వ్యతిరేక తీర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా మైనార్టీ అధికారి కాంతమ్మ, డిఈఓ విజయ కుమారి, డిఎం అండ్ హెచ్ఓ ఉమా గౌరి, డిడబ్ల్యూఓ సిబ్బంది, మండల విద్యాధికారులు, డిపిఎంలు ఆనంద్, వినత, ఎపిఎంలు తదితరులు పాల్గొన్నారు.ఖ




# ప్రజల ఆకాంక్షలను బిజెపి గౌరవించాలి !


దేశంలో అత్యధిక రాష్ట్రాలు ఇప్పుడు బిజెపి ఖాతాలో పడ్డాయి. మోడీ నామజపంతో పొంగిపోకుండా ప్రజలకు మార్పును చూపాలి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు పరిష్కారం దక్కాలి. విద్య,వైద్యం,ఉపాధి రంగాలకు పెద్దపీట వేయాలి. బిజెపి రావడం వల్లనే ఈ సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రజలు చర్చించాలి. అప్పుడే మార్పు సాధ్యం అవుతుంది. ఇకపోతే మిగతా రాష్ట్రాల్లో ఎలా ఉన్నా..బెంగాల్లో సరిహద్దులకు కంచె వేస్తామన్న బిజెపి హామీ నెరవేర్చాలి. ఇందుకు తక్షణం నడుం బిగించాలి. అలాగే చొరబాటుదారులను గుర్తించి నిర్దాక్షిణ్యంగా ఏరి పారేయాలి. ఎందుకంటే చొరబాటుదారులు స్థానిక ప్రజలను మించి, పెత్తనం సాగిస్తున్నారు. ఊరూరా జల్లెడ పట్టి వారిని గుర్తించాలి. రోహింగ్యాల విషయంలో ఎలాంటి క్షమాగుణం అవసరం లేదు. భారతదేశం ధర్మసత్యం కాదన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే ఇందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. బెంగాల్‌తో పాటు అసోం, ఈశాన్య రాష్ట్రాలను జల్లెడపడితే తప్ప స్థానికంగా గొడవలు సద్దుమణగవు. ఒక్కొకక్కరిని గుర్తించి, వారి ఆధార్, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు వంటివన్నీ లాగేసుకుని సరిహద్దు దాటించాలి. అలాగే సరిహద్దు కంచెపైనా నిర్ణయం తీసుకోవాలి. ఇవే సమస్యలపై బిజెపి పోరాడింది కనుక ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రథమ కర్తవ్యం ఇదే కావాలి. యావద్భారతంలో ఆసక్తి రేకెత్తించిన ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే ప్రజలు మార్పును కోరుకున్నారు. బెంగాల్లో మమతా బెనర్జీ 15 ఏళ్ల రాక్షస పాలనను ప్రజలు తమ ఓటుహక్కుతో తిరస్కరించారు. ఇకపోతే తమిళనాట విజయ్ గెలవడం ఓ సంచలనమే. ఆయన హామీలు గుప్పించారు. తెలుగు రాష్ట్రాల్లో లాగా బంగారం, మహిళలకు నెలనెలా పెన్షన్ లాంటి చెల్లింపులు తదితర హామీలు గుప్పించారు. ద్రవిడ పార్టీల ఆధిక్యాన్ని సవాలు చేస్తూ.. తమిళనాట సినీ హీరో విజయ్ అరంగేట్రంలోనే అదరగొట్టడంలో హామీల బుట్ట కూడా ఉంది. సినీ ఛరిష్మాకు తోడు, హామీలు కూడా కలసి వచ్చాయి. కనుక గత పాలకుల వైఫల్యాలను ముందు పెట్టుకుని విజయ్ నడుచుకుంటేనే నిలదొక్కు కోగలరు. కేరళలో యూడీఎఫ్ మళ్లీ పీఠమెక్కడంతో.. కామ్రేడ్లకు ఇక దేశంలో ఎక్కడా స్థానం లేకుండా పోయింది. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బెంగాల్, త్రిపుర, కేరళలో అవకాశాలు లేనట్లుగానే భావించారు. ఇది వారి స్వయంకృతమనే చెప్పలి. నేలవిడిచి సాము చేయడం కమ్యూనిస్టులకు అలవాటు. కేరళలో కూడా అదే జరిగింది. పదేళ్ల పినరయ్ విజయన్ అధికారంలో కేరళలో గణనీయమైన మార్పులు గోచరించ లేదు. అస్సాంలో కమలం ముచ్చటగా మూడోసారి జయభేరి మోగించారు. పుదుచ్చేరిలో మళ్లీ సామాన్యుడికే పీఠం దక్కింది. అస్సాం, పుదుచ్చేరి తప్పిస్తే... అంతటా ఓటర్లు మార్పునే కోరుకున్నారు. భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించిన రోజిది. మన రాజ్యాంగం, రాజ్యాంగ సంస్థలు విజయం సాధించాయి.

అని ప్రధాని మోడీ ప్రకటించుకున్నారు. ఒక్కో రాష్ట్రం బిజెపి ఖాతాలో పడుతున్న వేళ ప్రజలకు మేలైన పాలన దిశగా బిజెపి కృషి చేయాలి. లేకుంటే ఈ ఆనందం ఆవిరి కావడానికి కూడా సమయం పట్టదు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందన్న ప్రధాని మోదీ, ప్రజల ఆకాంక్షలను కూడా పట్టించుకోవాలి. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిపై కమలనాథులు దృష్టి సారించాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు స్టాలిన్, మమతా బెనర్జీ తాము పోటీ చేసిన స్థానాల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆయా రాష్ట్రాల్లో పలువురు మంత్రులు మట్టికరిచారు. భవానీపూర్‌లో పోటీ చేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ప్రత్యర్థి, ప్రతిపక్ష భాజపా నేత సువేందు అధికారి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. ఆమెతోపాటు దాదాపు 20 మంది మంత్రులు ఓడిపోయారు. సువేందు అధికారి రెండు చోట్లా విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో మమతా బెనర్జీ తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరి వరకూ వేచి ఉండాలని, విజయం తమదేనని మధ్యాహ్నం సమయంలో వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే సాయంత్రానికి తృణమూల్ పరాజయం పరిపూర్ణమైంది. రాజకీయాల్లో కక్షలు కార్పణ్యాలు తగవు. ప్రజలను ప్రజలుగా చూడలేని వారు అధికారానికి అనర్హులు. బెంగాల్లో ప్రజలకు గత పదిహేనేళ్లుగా స్వేచ్ఛ లేకుండాపోయింది. బెంగాల్ విజయంతో భాజపా స్వతంత్రంగా పాలించే రాష్ట్రాల సంఖ్య 15కు చేరనున్నాయి. అదనంగా బిహార్‌లో జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, మేఘాలయ లో నేషనల్ పీపుల్స్ పార్టీ తదితరాలతో కలిపి భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి చేరుతోంది. దాదాపు 75శాతం రాష్ట్రాలు బిజెపి గుప్పిట ఉన్నట్లే. కనుక పాలనలో మార్పు కనిపించాలి.

ప్రజలకు బిజెపి పట్ల అనురాగం పెరగాలి. ఇజెపికి ఓటేసినందుకు ప్రజలు ఆనందపడాలి. అందుకు అనుగుణంగా పాలనా పరమైన మార్పులు రావాలి. రాజకీయ పందురాలకు, ఉచిత పథకాలకు దూరంగా ఉండాలి. పన్నుల రూపంలో వచ్చే డబ్బులను అభివృద్దికే వినియోగించాలి. అప్పుడే బిజెపిని మరోమారు ప్రజలు నమ్ముతారు. అందుకు కఠినమైన నిర్ణయాలకు కూడా వెనకాడరాదు.

# గ్రహాలు రాంగ్ రూట్లో వెళ్తే?

మన జీవితంలో వేగం పెరిగింది, ప్రయాణాలు పెరిగాయి, కానీ సహనం తగ్గింది. అందుకే రోడ్లపై ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మనల్ని ఆపి ఆలోచింపచేయాల్సిన ఆలోచన ఒకటి ఉంది. ఈ విశ్వాన్ని నడిపిస్తున్న సౌర వ్యవస్థలో ఎన్నో యుగాలుగా గ్రహాలు వాటి కక్ష్య దాటి ఢీకొన్న ఘటనలు జరగలేదు. ఎందుకంటే ప్రతి గ్రహం నిర్దేశిత కక్ష్యలోనే ప్రయాణిస్తుంది. సూర్యుడి చుట్టూ తిరిగే ఏ గ్రహమూ తన కక్ష్యను ఎప్పుడూ దాటదు. ఈ క్రమశిక్షణ వల్లే సౌర వ్యవస్థ 4.5 బిలియన్ సంవత్సరాలుగా స్థిరంగా ఉంది. రోడ్‌పై ప్రయాణించేటప్పుడు మన లేన్ డిసిప్లిన్‌లో లోపాలపై గ్రహాలు చెప్పే పాఠాలు కొన్ని మనం గమనించాలి. సౌర వ్యవస్థలో మెర్క్యూరి గ్రహం సూర్యుడి చుట్టూ గంటకు 1,72,440 కి.మీ వేగంతో తిరుగుతుంటే, మన భూ గ్రహం గంటకు 1,07,280 కి.మీ వేగంతోను, నెప్ట్యూన్ గంటకు 19,440 కి.మీ వేగంతోను తిరుగుతున్నాయి. అయినా ఈ గ్రహాలు ఎప్పుడూ తమ కక్ష్యను విడిచి వెళ్ళలేదు. ఒక్క గ్రహం కక్ష్య దాటినా అది మహా విపత్తుకు దారితీస్తుంది. లక్షల కిలోమీటర్ల వేగంతో తిరిగే గ్రహాలు కక్ష్య దాటకుండా పరిభ్రమిస్తుంటే, గంటకు 6080 కిలోమీటర్ల వేగంతో వెళ్ళే మన వాహనాలు మాత్రం నిర్దేశించిన మార్గాన్ని అతిక్రమించి, లేన్లు దాటి ప్రమాదాలకు గురై ప్రాణనష్టానికి కారణమవుతున్నాయి.పరిశోధనల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 18 నుంచి 28శాతం వరకు ప్రమాదాలు లేన్ క్రమశిక్షణ లేకపోవడం వల్లే జరుగుతున్నాయి. 2023 సంవత్సరానికి రోడ్డు రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన జాతీయ డేటా ప్రకారం, భారతదేశంలో మొత్తం రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణాలు: లేన్ క్రమశిక్షణ లేకపోవడం, రాంగ్ రూట్ డ్రైవింగ్... ఇవే! ఈ కారణాల వల్ల 9,432 మంది మరణించారని తెలుస్తోంది. రోడ్డుపై క్రమశిక్షణ లేకపోవడం, అతివేగం లేదా మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకమని ఇది స్పష్టంగా గుర్తుచేస్తోంది. మన దేశంలో వాహనదారులు లేన్ మార్చేటప్పుడు సిగ్నల్ ఇవ్వకపోవడం, రాంగ్‌సైడ్ వెళ్ళడం, ఓవర్ టేక్ చేయడానికి తొందరపడటం... ఇవన్నీ రోడ్డు ప్రమాదాలకు కారణాలు. చాలామంది డ్రైవర్లు లేన్ నియమాలను సరిగ్గా పాటించకపోవడం వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. హైదరాబాద్ సమీపంలో జరిగిన ట్రక్కు ప్రమాదం మనకు గట్టి హెచ్చరిక. ఒక చిన్న లేన్ ఉల్లంఘన వల్ల 19 మంది ప్రాణాలు పోయాయి. ట్రక్కు డ్రైవర్ రోడ్డుపై ఉన్న గుంతను తప్పించే ప్రయత్నంలో ఎదురుగా వస్తున్న లేన్‌లోకి వెళ్ళాడు. ఆ క్షణిక నిర్ణయం ప్రాణాంతకమైంది. ఇలాంటి ఘటనలు దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. చాలామంది ట్రాఫిక్ సిగ్నల్ కోసం వేచి ఉండలేక వెంటనే ముందుకు వెళ్ళాలని తొందరపడటం, అవగాహన లోపంతో లేన్ మార్కింగ్‌లను పట్టించుకోకపోవడం, సిగ్నల్ ఇవ్వకుండా లేన్ మార్చడం, రాంగ్ సైడ్ వెళ్ళడం ద్వారా సమయం ఆదా చేయాలని భావించడంతోపాటు ట్రాఫిక్ నియమాలు కఠినంగా అమలు కాకపోవటం వంటి కారణాలు రోడ్లను ప్రమాద నిలయాలుగా మారుస్తున్నాయి. కేవలం ట్రాఫిక్ పోలీసులే కాదు, ప్రతి డ్రైవర్ నియమానుసారమైన డ్రైవింగ్‌ను బాధ్యతగా తీసుకోవాలి. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికీ పాఠశాల స్థాయి నుంచి అవగాహన కల్పించాలి. సౌర వ్యవస్థ వంటి సృజనాత్మక ఉదాహరణలు ఉపయోగిస్తూ, అవగాహన కల్పిస్తే మరింత గుర్తుండిపోతుంది. లేన్ ఉల్లంఘనలకు భారీ జరిమానాలు విధించాలి. ఆధునిక టెక్నాలజీతో రూపొందించిన కెమెరాలు, ఏఐ టెక్నాలజీ ద్వారా పర్యవేక్షణ పెంచాలి. కొత్త వాహనాల్లో లేన్ డిపార్చర్ వార్నింగ్, లేన్ కీపింగ్ అసిస్ట్ వంటి సాంకేతికతలు ప్రమాదాలను తగ్గించేందుకు దోహదపడతాయి. రోడ్డు అనేది అందరి సొంతం. మనం డ్రైవ్ చేసేటప్పుడు మన లేన్‌లో ఉండటం వల్ల మనవే గాక ఇతరుల ప్రాణాలనూ కాపాడినవాళ్ళమవుతాం. ఒక డ్రైవర్ క్రమశిక్షణ పాటిస్తే అది మరొకరికి స్ఫూర్తి అవుతుంది. సౌర వ్యవస్థలో గ్రహాలు ఎప్పుడూ పోటీపడవు. మనం మాత్రం రోడ్లపై పోటీపడుతున్నాం. ఇదే ప్రమాదాలకు కారణం. మన ప్రయాణం సురక్షితంగా ఉండాలి. మన కుటుంబాలు మన కోసం ఎదురు చూస్తున్నాయి. కాబట్టి లేన్ మారేటప్పుడు సిగ్నల్ ఇవ్వాలి, రాంగ్ సైడ్ వెళ్ళకూడదు, వేగాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి, ఇతర డ్రైవర్లను గౌరవించాలి. ఇవి చిన్న విషయాల్లా అనిపించినా, నిజానికి ప్రాణాలను కాపాడే అతిపెద్ద నిర్ణయాలు. సౌరవ్యవస్థ మనకు గొప్ప పాఠం చెబుతోంది. గ్రహాలు తమ కక్ష్యల్లో ఉండటం వల్లే విశ్వం సురక్షితంగా ఉంది. మనం కూడా అదే మార్గాన్ని అనుసరిస్తే మన రోడ్లు కూడా సురక్షితంగా ఉంటాయి. మనం లేన్‌లో ప్రయాణించడం అనేది ఒక నిర్ణయం కాదు.. అది జీవితం పట్ల గౌరవం, రోడ్లపై క్రమశిక్షణ. అంటే.. జీవితానికి రక్షణ!




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com